ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts
సంపుటి - 01 సంచిక -311 పేజీలు - 08 వెల - 06/- శుక్రవారం 14 ఫిబ్రవరి 2025

# అమెరికా చేరుకున్న ప్రధాని మోడీ



రాయబారి వినయ్ క్వాత్రా స్వాగతం

ద్వైపాక్షిక సంబంధాలపై ట్రంప్‌తో చర్చలు

ఎలన్‌మస్క్‌తోనూ చర్చించే ఛాన్స్

చారిత్రక బ్లెయిర్ హౌజ్‌లో మోడీకి బస


2లో

## ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో పనులు అనుకున్న సమయానికి

# జరగాల్సిందే..!



- అన్ని అనుమతులు, నిధులు ఉన్న ప్రాజెక్టుల్లో జాప్యాన్ని సహించేది లేదు
- 2027 జూన్ లక్ష్యంగానే పోలవరం పనులు జరగాలి
- పోలవరం ఫలితాలు వచ్చేనాటికి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి అదుబాటులోకి రావాలి
- గ్రౌండ్ వాటర్ పెంపుపై ప్రణాళికకు నాలుగు శాఖల మంత్రులతో కమిటీ
- వెలుగొండ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి.. త్వరలో ప్రాజెక్టును సందర్శిస్తా
- జలవనరుల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు

అమరావతి,ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల పనులు నిర్దేశిత లక్ష్యాల మేరకు జరగాల్సిందేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం సాగునీటి రంగానికి తీవ్ర అన్యాయం చేసిందని, వాటిని సరిదిద్ది రైతులకు సాగునీరు అందించాలంటే లక్ష్యాలను చేరుకునేలా పనులు వేగవంతంగా జరగాలని ఆయన అన్నారు. ముఖ్యంగా పోలవరం వంటి భారీ ప్రాజెక్టుల్లో ఈ రోజుకు ఎంత పని జరగాలనే దానిపై దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు.
ప్రతి నెలా ఎంత పని జరగాలనేది లక్ష్యంగా పెట్టుకుని, ఆ మేరకు పనులు పూర్తయ్యాయా? లేదా అనేది క్రమం తప్పకుండా సమీక్షించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు పనులు జరగకపోతే అధికారులు, కాంట్రాక్టర్లు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. మిగతాది 2లో...

## పార్లమెంట్ ముందుకు కొత్త ఐటి చట్టం

నిరసలన మధ్యే ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్

విపక్షాల వాకౌట్...లోక్‌సభ మార్చి 10కి వాయిదా



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్): ప్రస్తుతం అమలులో ఉన్న దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురానుంది. దీనిలో భాగంగా ఆదాయపు పన్ను (ఐటీ) నూతన బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చింది. విపక్షాల నిరసనల మధ్యే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో ప్రకటించిన మేరకు బిల్లును తీసుకుని వచ్చారు. అయితే విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. బిల్లుకు నిరసనగా వాకౌట్ చేయడం గమనార్హం. అనంతరం కాసేపటికే లోక్‌సభ మార్చి 10కి వాయిదా పడింది. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి, ఎన్నో సవరణలు జరిగాయి. మిగతాది 2లో...

## ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి తైవాన్ సహకారం

తైవాన్ అధికారుల బృందంతో మంత్రి నారా లోకేశ్ భేటీ

తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ ఇన్ చెన్నై డైరెక్టర్ తో మంత్రి చర్చలు

టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధితో లక్షలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు

అమరావతి, ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్): ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి తైవాన్ సహకారం కోరారు విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్. ఉండవల్లి నివాసంలో తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ ఇన్ చెన్నై డైరెక్టర్ జనరల్ రిచర్డ్ చెన్‌తో నారా లోకేశ్ చర్చలు జరిపారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ తయారీ రంగాల్లో తైవాన్ అగ్రగామిగా ఉంది. మిగతా 2లో...



## తెలుగుదేశం పార్టీలో చేరిన మాజీ మంత్రి ఆళ్ల నాని

ఉండవల్లిలో చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన ఆళ్ల నాని

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చంద్రబాబు

కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇతర నాయకులు


5లో

## వక్ఫ్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

నిరసనల మధ్యే ప్రవేశ పెట్టిన ప్రభుత్వం

-గందరగోళం మధ్య సభ వాయిదా




న్యూఢిల్లీ,ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్): 'వక్ఫ్ సవరణ బిల్లు-2024'పై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) రూపొందించిన నివేదికను కేంద్ర ప్రభుత్వం గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టింది. మిగతాది 2లో...

# వల్లభనేని వంశీ అరెస్ట్..

- 2023 ఫిబ్రవరి 20న గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి
- వంశీ సహా 88 మందిని నిందితులుగా చేర్చిన పోలీసులు
- ఇదే కేసులో వంశీని అరెస్ట్ చేసినట్టు సమాచారం
- సుమారు 8 గంటల పాటు వల్లభనేని వంశీని విచారించిన పోలీసులు
- కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో ముగిసిన విచారణ
- విచారించిన అంశాలతో రిమాండ్ రిపోర్టును సిద్ధం చేసిన పోలీసులు
- విజయవాడ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు

2లో





## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన



కేంద్ర హెూంశాఖ నోటిఫికేషన్

ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ రాజీనామా చేసిన రోజుల వ్యవధిలోనే రాష్ట్రపతి పాలన

జాతుల మధ్య ఘర్షణతో అట్టుడుకుతున్న మణిపూర్

ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్): మణిపూర్‌లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి పాలన విధించింది. జాతుల మధ్య ఘర్షణలతో అట్టుడుకుతున్న మణిపూర్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధిస్తున్నట్లు కేంద్ర హెూంశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ ఇటీవల తన పదవికి రాజీనామా చేశారు. మిగతాది 2లో...

# ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో పనులు అనుకున్న సమయానికి జరగాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

అనుమతులు ఉండి, నిధుల సమస్య లేని ప్రాజెక్టుల్లో జాప్యాన్ని ఏమాత్రం సహించేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.సచివాలయంలో జలవనరుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వివిధ సాగునీటి ప్రాజెక్టుల పనులు, కొత్తగా చేపట్టే ప్రాజెక్టులపై ఆయన సమీక్ష జరిపారు.

సమావేశంలో భాగంగా, ముందుగా పోలవరం ప్రాజెక్టు పనుల గురించి అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. మొత్తం 1,379 మీటర్ల డయాఫ్రం వాల్ నిర్మాణం జరగాల్సి ఉండగా, గత నెలలో ప్రారంభమైన పనుల్లో ఇప్పటి వరకు 35 మీటర్లు పూర్తయిందని, ఇంకా 1,344 మీటర్లు పూర్తి చేయాల్సి ఉందని అధికారులు వివరించారు.

పోలవరం ఎడమ కాలువ కనెక్టివిటీ పనుల్లో కొంత జాప్యం జరిగిందని అధికారులు తెలపగా, పనులు వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వచ్చే సమీక్ష నాటికి పనుల్లో వృద్ధి కనిపించాలని ఆయన అన్నారు. పోలవరం కాలువల సామర్థ్యం విషయంలో మొదట ఎంత సామర్థ్యంతో (17500 క్యూసెక్కులు) అయితే డిజైన్ చేశారో, అంతే సామర్థ్యం మేర నిర్మాణం చేపట్టాలని సూచించారు. అనుమతులు, నిధులు ఉన్నందున పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా జరగాలని, 2027 జూన్ నాటికి ప్రాజెక్టును పూర్తి అవ్వాలనే లక్ష్యంతో పనులు చేయాలని ఆదేశించారు.

ఏ కారణాల వల్లనైనా అయినా 2027 జూన్ నాటికి పనులు పూర్తి కాకపోతే, 2027 డిసెంబర్ నాటికి ఖచ్చితంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తి చేసి విశాఖకు నీళ్లు తీసుకువెళ్లే సమయానికి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు కూడా అందుబాటులోకి రావాలన్నారు. తద్వారా గోదావరి నీటిని ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు మళ్లించే అవకాశం లభిస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు.

చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులకు సంబంధించి కోర్టుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి, పనులు సజావుగా సాగేలా చూడాలని సూచించారు. వెలిగొండ ప్రాజెక్టు విషయంలో జరుగుతున్న జాప్యంపై ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో తన చేతుల మీదుగా వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశానని, ఆ ప్రాంత అవసరాలను గుర్తించి 2014-19 మధ్యలో అత్యంత ప్రాధాన్యం ఇచ్చి పనులను ముందుకు తీసుకువెళ్లానని ఆయన గుర్తు చేశారు. అయితే, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం డ్రామాలు చేసి, పూర్తి కాని ప్రాజెక్టును ప్రారంభోత్సవం చేసిందని విమర్శించారు. దీనివల్ల ఆ ప్రాంత ప్రజలకు తీవ్ర నష్టం జరిగిందని ఆయన అన్నారు.25 ఏళ్ల క్రితం అనుకున్న ప్రాజెక్టు నేటికీ పూర్తి కాకపోవడం బాధాకరమని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ప్రాజెక్టుపై ఎక్కువ దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరించాలని, తాము ఎలా న్యాయం చేయబోతున్నామో కూడా ప్రజలకు తెలియజేయాలని అన్నారు. అధికారులు ఈ ప్రాజెక్టు పూర్తిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, తాను కూడా ప్రాజెక్టును సందర్శించి, త్వరితగతిని ప్రాజెక్టు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.

**పోలవరం-బనకచర్ల కార్పొరేషన్**

రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చే పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును పట్టాలెక్కించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పోలవరం-బనకచర్ల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. దీనిపై కసరత్తు చేయాలని ఆదేశించారు. నిధుల సమీకరణ కోసం కేంద్రంతో చర్చిస్తున్నామని, దీనిపై పలు ఆలోచనలు ఉన్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. పంట కాలువల నిర్వహణను ప్రైవేటు సంస్థలకు ఇచ్చే అంశాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కింద ఉన్న వెయ్యికి పైగా చిన్న ఎత్తిపోతల పథకాలను తిరిగి మళ్లీ అందుబాటులోకి తెచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షలో చర్చించారు.

**భూగర్భ జలాల పెంపు నా కల**

భూగర్భ జలాల పెంపు అంశంపై తాను మొదటి నుంచి ప్రయత్నం చేస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సైతం భూగర్భ జలాల పెంపునకు అనేక చర్యలు తీసుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భూమిలో 3 నుంచి 9 మీటర్ల లోతులో భూగర్భ జాలాల లభ్యమయ్యేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. రిజర్వాయర్లలో నీటిని సమృద్ధిగా ఉంచి, ఉత్తమ నీటి యాజమాన్య పద్ధతులు అవలంబించడంతో పాటు భూమిలో నీటి లభ్యతను పంచేందుకు అన్ని శాఖలు కలిసి పని చేయాలని సూచించారు.

భూగర్భ జలాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళిక కోసం పంచాయతీ రాజ్, ఫారెస్ట్, ఇరిగేషన్, వ్యవసాయ, మునిసిపల్ శాఖ మంత్రులతో కలిసి ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కమిటీ భూగర్భ జలాల పెంపు, పచ్చదనం పెంపుపై కసరత్తు చేసి సూచనలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అమెరికా చేరుకున్న ప్రధాని మోడీ

వాషింగ్టన్,ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్):

అమెరికాలో రెండు రోజుల పర్యటన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వాషింగ్టన్‌కు చేరుకున్నారు. అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, ఇతర అధికారులు ప్రధాని మోదీని విమానాశ్రయంలో స్వాగతించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన కోసం గురువారం అమెరికాకు చేరుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానం మేరకు ఆయన అమెరికా పర్యటన చేపట్టారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి, భారతదేశం-యుఎస్ఎ సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నిర్మించడానికి ఎదురుచూస్తున్నాను. మన దేశాలు, మన ప్రజల ప్రయోజనం కోసం మెరుగైన భవిష్యత్తు కోసం కలిసి పనిచేస్తూనే ఉంటాయి' అని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం తెల్లవారు జామున అమెరికాకు చేరుకున్నారు. ఫ్రాన్స్‌లో తన రెండు రోజుల పర్యటనను ముగించిన తర్వాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి. వారు ప్రతినిధి స్థాయి ఫార్మాట్లలో ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహిస్తారు. గురువారం వాషింగ్టన్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో జరిగే సమావేశానికి ముందు మోడీ అదనపు సుంకాల కోతలకు సిద్ధమవుతున్నారు. ఇది భారతదేశానికి అమెరికన్ ఎగుమతులను పెంచవచ్చు.

అధ్యక్షుడు ట్రంప్, డోజ్ అధిపతి ఎలాన్ మస్క్‌తో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా మోదీకి భారత సంతతి వారు ఘనంగా స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకమైన అతిథి గృహంలో బస చేస్తున్నారు. 1651 పెన్సిల్వేనియా అవెన్యూలోని బ్లెయిర్ హౌస్ ఆయనకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ భవనం శ్వేత సౌధానికి ఎదురుగా ఉండటం దీని విశేషం. అమెరికాలో పర్యటించే అత్యంత ప్రత్యేకమైన అతిథులకు ఇక్కడ బస ఏర్పాటు చేస్తారు. గతంలో చాలా మంది దేశాధ్యక్షులు, రాజకుటుంబ సభ్యులకు దీనిని విడిదిగా వాడారు. దౌత్యపరంగా ప్రాధాన్యమున్న భవనంగా దీనిని భావిస్తారు. ఇది కేవలం విలాసవంతమైన గెస్ట్‌హౌస్ మాత్రమే కాదు. అమెరికా ఆతిథ్యానికి చిహ్నంగా నిలిచింది. దాదాపు 70 వేల చదరపుటడుగుల్లో నాలుగు భవనాలు అనుసంధానమై ఉండటం దీని ప్రత్యేకత. ఇక్కడ మొత్తం 119 గదులు ఉన్నాయి. వీటిలో 14 బెడ్రూమ్‌లు, 35 బాత్ రూమ్‌లు, మూడు డైనింగ్ గదులున్నాయి. అత్యాధునిక బ్యూటీ సెలూన్ కూడా దీనిలో ఉంది.



ఇక్కడి వచ్చిన అతిథులకు ఫైవ్‌స్టార్ ఆతిథ్యం ఇస్తారు. అమెరికా చరిత్రను తెలిపే పురాతన వస్తువులు, ఆర్ట్స్‌తో దీనిని అలంకరించారు. 1824లో ఈ భవనాలను నిర్మించారు. ప్రెస్టోన్ ఫ్రాన్సిస్ బ్లెయిర్ 1837లో కొనుగోలు చేశారు. ఆయన పేరును దీనికి పెట్టారు. రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత శ్వేతసౌధానికి అతిథుల తాకిడి గణనీయంగా పెరిగింది. చాలా దేశాధినేతలు, సైన్యాధినేతలు అక్కడే బస చేసేవారు. ఆ తర్వాత 1942లో అమెరికా ప్రభుత్వం ఈ హౌస్‌ను అద్దెకు తీసుకొంది. ఆ ఏడాది చివరి నాటికి 1.56లక్షల డాలర్లకు కొనుగోలు చేసింది. అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఆ దేశ డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బర్డ్‌తో భేటీ అయ్యారు. వీరిద్దరూ పలు అంశాలపై చర్చించారు. డీఎన్‌ఐగా ఆమె నేడు పదవీ బాధ్యతలు చేపట్టడం విశేషం.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం కొద్ది రోజుల వ్యవధిలోనే కేంద్రం రాష్ట్రపతి పాలన విధించింది.

మణిపూర్ గవర్నర్ సమర్పించిన నివేదికతో పాటు ఇతర నివేదికల సమాచారాన్ని పరిశీలించిన మీదట అక్కడ రాజ్యాంగబద్ధ పాలనను కొనసాగించే పరిస్థితి లేదని అంచనాకు వచ్చామని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 ప్రకారం రాష్ట్రపతికి సంక్రమించిన అధికారాలతో రాష్ట్రపతి పాలన విధిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదేశాల్లో పేర్కొన్నట్లు వెల్లడించింది.

# పార్లమెంట్ ముందుకు కొత్త ఐటి చట్టం

దీంతో సంక్లిష్టంగా తయారైంది. పన్ను చెల్లింపుదార్లకు వ్యయాలూ పెరిగాయి. దీంతో ఈ చట్టాన్ని సమీక్షించి, సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఆ మేరకు ఇప్పుడు బిల్లును రూపొందించారు. ఈ చట్టాన్ని సమీక్షించడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ఒక అంతర్గత కమిటీని ఏర్పాటు చేసింది. చట్ట సమీక్షకు 22 ప్రత్యేక సబ్ కమిటీలనూ ఏర్పాటు చేశారు. మొత్తం మీద కొత్త చట్టం సమీక్ష నిమిత్తం 6500 సలహాలను ఆదాయ పన్ను విభాగం అందుకుంది. వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకుని, కొత్త బిల్లు తీసుకొచ్చారు. మొన్నటి బడ్జెట్‌లో కూడా ఆదాయపు పన్న విషయంలో సరళీకరణ చేపట్టామని అన్నారు. అందుకు అనుగుణంగా కొట్ట ఐటి చట్టానికి ఇటీవలే కేబినేట్ ఆమోదించింది. దానికి చట్టబద్ధత కల్పించేందుకు పార్లమెంటు ముందుకు తీసుకుని వచ్చారు.

---------

# వక్ఫ్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

జేపీసీకి చైర్మన్‌గా వ్యవహరించిన జగదంబికా పాల్, బిజెపి ఎంపీ సంజరు తదితరులు ఈ ముసాయిదా బిల్లుపై తమ నివేదికను హిందీ, ఇంగ్లీష్ భాషల్లో సభ ముందుకు తీసుకొచ్చారు. ఈ బిల్లుపై నివేదికను రాజ్యసభ ఎంపీ మేధా కులకర్ణి సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సభలో గందరగోళం నెలకొంది. నివేదికపై ప్రతిపక్ష ఎంపీలు నిరసన తెలిపారు. తాము సమర్పించిన డిస్సెంట్ (అసమ్మతి) నోట్‌ను తొలగించారంటూ నిరసనకు దిగారు. సభలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో సభను చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ 20 నిమిషాల పాటు వాయిదా వేశారు. అనంతరం సభ ప్రారంభమైనప్పటికీ ప్రతిపక్షాలు తమ నిరసనను కొనసాగించాయి. ఈ నిరసనల మధ్యే ఈ నివేదికకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. కాగా, జనవరి 29న ముసాయిదా నివేదికను జెపిసి ఆమోదించిన విషయం తెలిసిందే. బీజేపీ సభ్యులు సూచించిన 14 సవరణలను కమిటీ ఆమోదించింది. అయితే కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, ఆప్, శివసేన(యూబీటీ), ఏఐఎంఐఎంతోసహా ప్రతిపక్ష సభ్యులు సూచించిన ప్రతి మార్పును కమిటీ తిరస్కరించింది. ఈ సవరణలతో వక్ఫ్‌బోర్డులలో ముస్లిమేతరులు కూడా సభ్యులుగా ఉంటారు. ఈ బిల్లుపై ముస్లింలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టి త్వరితగతిన ఆమోదింపజేసుకుంది.

# వల్లభనేని వంశీ అరెస్ట్..

అమరావతి,ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్):

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పటమట పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని నివాసంలో వంశీని పోలీసులు అరెస్ట్ చేసి విజయవాడకు తరలించారు. కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బీఎన్ఎస్ సెక్షన్లు 140(1), 308, 351(3), రెడ్ విత్ 3(5) కింద వంశీపై కేసులు నమోదు చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గన్నవరం టీడీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులో వంశీ ఏ-71గా ఉన్నారు. గన్నవరం టీడీపీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటరుగా సత్యవర్ధన్ పనిచేస్తున్నారు. కార్యాలయంపై దాడి కేసులో సత్యవర్ధన్ ఫిర్యాదుదారుడిగా ఉన్నారు. అతన్ని కిడ్నాప్ చేసి బెదిరించినట్టుగా వంశీపై ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక



న్యాయస్థానంలో సత్యవర్ధన్ హాజరై తనకు ఈ కేసుతో సంబంధం లేదని అఫిడవిట్ సమర్పించారు. ఆ తర్వాత టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో తనను బెదిరించి తప్పుడు వాంగ్మూలం ఇప్పించారని ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో విజయవాడ అదనపు డీసీపీ కృష్ణ, సిబ్బంది హైదరాబాద్ చేరుకుని పోలీసులు అరెస్ట్ చేశారు. వంశీని అరెస్ట్ చేస్తున్నట్టుగా ఆయన భార్యకు పోలీసులు నోటీసులు ఇచ్చినట్టుగా తెలుస్తోంది.వైఎస్సార్ పార్టీ నాయకుడు వల్లభనేని వంశీ విచారణ కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో ముగిసింది. దాదాపు ఎనిమిది గంటల పాటు పోలీసులు వంశీని విచారించారు. విచారణలో సేకరించిన వివరాలతో రిమాండ్ రిపోర్టును సిద్ధం చేశారు.విచారణ అనంతరం వైద్య పరీక్షల నిమిత్తం విజయవాడ జీజీహెచ్ కు తరలించారు. వైద్యపరీక్షల అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరుపరచనున్నారు. వంశీని తమ రిమాండ్‌కు అప్పగించాలని పోలీసులు కోరనున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పనిచేసిన సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి దాడి చేశారనే ఆరోపణలు వంశీపై ఉన్నాయి. అట్రాసిటీ చట్టం ప్రకారం నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి తైవాన్ సహకారం

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి తైవాన్ తీసుకొచ్చిన పాలసీలు, తీసుకున్న చర్యల గురించి నారా లోకేశ్ తైవాన్ ప్రతినిధుల బృందాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి తీసుకొచ్చిన పాలసీలు, అనుమతుల దగ్గర నుండి ఉత్పత్తి ప్రారంభం వరకూ ప్రభుత్వం నుండి అందిస్తున్న సహకారం గురించి మంత్రి వివరించారు.స్పీడ్ ఆఫ్ డూయింగ్ పద్ధతిలో కంపెనీల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి పలు ఉదాహరణలతో వివరించారు. 2014-19 వరకూ తిరుపతిలో ఎలక్ట్రానిక్స్ క్లస్టర్స్ ఏర్పాటు చేసి కల్పించిన మౌలిక సదుపాయాలు, అక్కడ ఏర్పాటైన అనేక కంపెనీలు తద్వారా వేలాదిగా యువతకు లభించిన ఉద్యోగ అవకాశాల గురించి తైవాన్ బృందం దృష్టికి తీసుకెళ్లారు.

ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల్లో అనేక



అవకాశాలు ఉన్నాయి. లక్షలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి. అందుకే వీటిని ప్రాధాన్యత రంగాలుగా గుర్తించి పని చేస్తున్నామని నారా లోకేశ్ అన్నారు. తైవాన్‌లో ఉన్న అనేక కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలనే ప్రణాళికలతో ఉన్నాయని, ఆ కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చేందుకు సహకారం అందించాలని లోకేశ్ కోరారు.

ఆయా కంపెనీలు సులభంగా కార్యకలాపాలు ప్రారంభించే విధంగా పూర్తి సహకారం అందిస్తామని మంత్రి లోకేశ్ భరోసా ఇచ్చారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ ప్రత్యేక పార్కులు ఏర్పాటుకు సహకరించాలని మంత్రి కోరారు. ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని తైవాన్ బృందం తెలిపింది. ఈ సమావేశంలో తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ ఇన్ చెన్నై డైరెక్టర్ జనరల్ రిచర్డ్ చెన్, నెక్సస్ ఇండో కన్సల్టెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ ఎరిక్ చాంగ్, ఏపీ ప్రభుత్వం తరపున ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈఓ సాయికాంత్ వర్మ పాల్గొన్నారు

# తమిళనాడుకు చేరుకున్న పవన్ కళ్యాణ్
# స్వామిమలై క్షేత్రంలో స్వామినాథన్ దర్శనం







తంజావూరు,ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్): దక్షిణ భారతదేశంలోని పుణ్యక్షేత్రాల పర్యటనలో ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తన పుణ్య క్షేత్ర యాత్రలో భాగంగా తమిళనాడు రాష్ట్రంలోని తంజావూరు చేరుకున్నారు. కుంభకోణం సమీపంలోని స్వామిమలై క్షేత్రానికి వెళ్లిన ఆయన.. శ్రీ స్వామినాథ స్వామిని దర్శించుకున్నారు.. స్వామిమలై శ్రీ స్వామినాథ స్వామి వారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. షష్ట షణ్ముఖ క్షేత్ర యాత్రకు శ్రీకారం చుట్టారు. కంద షష్టి కవచ పారాయణంలో పాల్గొన్నారు.. ఆది ప్రణవనాదం ఓంకార మంత్ర రహస్యాన్ని సృష్టికి అందించిన క్షేత్రం.. షష్ట షణ్ముఖ క్షేత్రాల్లో ఐదవ క్షేత్రం స్వామిమలై.. ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా గురువారం తంజావూరు సమీపంలోని స్వామిమలైని సందర్శించారు పవన్.. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ అర్చకులు కన్నన్ గురుకల్.. సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు.. పంచ హారతులిచ్చారు.. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి ధ్వజస్థంభానికి మొక్కారు పవన్ కల్యాణ్.. ఇక, స్వామినాథ స్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన కంద షష్టి కవచ పారాయణంలో పాల్గొన్నారు పవన్.. ఆయన కుమారుడు అకీరా నందన్, తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ ఆనంద్ సాయి ఈ క్షేత్రాన్ని దర్శించుకున్నారు.. స్వామినాథ స్వామి దర్శనానంతరం ఆలయంలో వెలసిన ఆదిదంపతులు సుందరేశ్వరన్ స్వామి, మీనాక్షి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కి డిప్యూటీ కమిషనర్ ఉమా దేవి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు..

# హత్య కేసులో ముద్దాయికి యావజ్జీవ కారాగార జైలు శిక్ష

## ఆదోని రెండవ అదనపు జిల్లా కోర్టు తీర్పు వెలువరింపు. -గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ బలోపేతం.

కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్) కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పర్యవేక్షణలో పెద్దకడుబూరు పోలీసులు ముద్దాయికి కఠిన శిక్ష పడే విధంగా చర్యలు చేపట్టారు.ముద్దాయి పెద్దకడుబూరు మండలము, గంగులపాడు గ్రామానికి చెందిన చెందిన కురువ నాగేశ్.హత్యకు గురి కాబడిన మహిళ కురువ జయలక్ష్మీ, వయస్సు.36 సం,,లు, W/oకురువ నాగేశ్, గంగులపాడు గ్రామము, పెద్దకడుబూరు మండలము.ముద్దాయి కురువ నాగేశ్ ఏ పని చేయకుండా మద్యం త్రాగివచ్చి, తరుచూ భార్య కురువ జయలక్ష్మీని కొడుతూ ఉండేవాడు. కురువ జయలక్ష్మీ గంగులపాడు గ్రామములో క్రొత్త ఇల్లు కట్టుకుంటూ ఉండగా, ముద్దాయి నాగేశ్ ఇంటి పని చేయకుండా, మద్యము త్రాగి వచ్చేవాడు.

20.02.2024 వ తేదీన కురువ జయలక్ష్మీ, తన భర్త నాగేశ్ ను ఇంటి పని చెయ్యమని చెప్పినందున,



నాగేశ్ కోపగించుకుని, ఇంట్లో రాత్రి అందరూ నిద్రపోయిన తరువాత, నాగేశ్ గొడ్డలితో తన భార్య కురువ జయలక్ష్మీని నరికి హతమార్చినాడు. సదరు ఘటనకు సంబందించి కురువ జయలక్ష్మీ తండ్రి అయిన కురువ యల్లప్ప ఫిర్యాదు మేరకు Cr.No. 27/2024 U/Sec 498 (a), 302 IPC క్రింద, ASI శివరాములు కేసు నమోదు చేయగా, అప్పటి కోసిగి CI . G. ప్రసాద్ దర్యాప్తు చేపట్టి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు.ప్రస్తుత పెద్దకడుబూరు SI P.నిరంజన్ రెడ్డి గారు కేసుకు సంబందించిన సాక్షులను క్రమం తప్పకుండా వాయిదాలకు కోర్టులో హాజరు అయ్యేలా చూసి, ముద్దాయికి శిక్ష పడేలా చేశారు. అన్ని కోణాల్లో విచారించిన ఆదోని రెండవ అదనపు జిల్లా కోర్టు జడ్జి వారు, ముద్దాయికి యావజ్జీవ కారాగార జైలు శిక్ష మరియు రూ.1500/- లు జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ కేసులో ముద్దాయికి శిక్ష పడేందుకు కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, పెద్దకడుబూరు పోలీసులను, కోర్టుమానిటరింగ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ అభినందించారు.

# చంద్రబాబు ప్రభుత్వ ముస్లిం ఉద్యోగస్తులకు

## గంట ముందు వెళ్ళుటకు వెసులుబాటు-పేద ముస్లింలకు రంజాన్ తోఫా

**:-కురువ.రమేష్**

**(ప్రభుత్వ టెలికాం అడ్వైజరీ మెంబర్ టిడిపి యువ నాయకులు)**

పాములపాడు ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్):-

మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ లోని ముస్లిం ఉద్యోగస్తులకు రంజాన్ నెలలో ఉపవాస దీక్ష విరమణకు గంట ముందు వెళుటకు వెసులుబాటు మరియు పేద ముస్లింల కొరకు రంజాన్ తోఫా పథకం అమలు చేస్తున్నట్టు ప్రభుత్వ టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ %ు% నందికొట్కూరు నియోజవర్గ టిడిపి యువ నాయకుడు కురువ.రమేష్ విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ %ు% తెలుగుదేశం పార్టీ నందికొట్కూరు నియోజవర్గ యువ నాయకుడు కురువ.రమేష్ మాట్లాడుతూ ముందుగా ముస్లిం సోదరులందరికీ రంజాన్ నెల శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఏపీ లో కూటమి ప్రభుత్వం 24 గంటల వ్యవధిలోనే ముస్లింలకు రెండో శుభవార్త చెప్పిందన్నారు. నిన్న సచివాలయంలో జరిగిన




కార్యదర్శులు, విభాగాధిపతుల సమావేశంలో సీఎం చంద్రబాబు అధికారుల సమక్షంలోనే ముస్లింలకు సంబంధించి ఓ కీలక ప్రకటన చేయగా,ఇవాళ ప్రభుత్వం మరో విషయంలో ముస్లిం ఉద్యోగులకు ఊరట కలిగించేలా మరో ఉత్తర్వు జారీ చేసిందన్నారు. దీంతో త్వరలో ప్రారంభమయ్యే రంజాన్ మాసం కంటే ముందే ముస్లింలకు గుడ్ న్యూస్ లభించినట్లయిందన్నారు..గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా ముస్లింలకు రంజాన్ తోఫా పథకం అమలు చేసింది. దీని ద్వారా రంజాన్ మాసంలో పేద ముస్లింలకు అవసరమైన నిత్యావసర వస్తువులు అందించే వారనీ, ఈ పథకాన్ని అప్పట్లో ఐదేళ్ల పాటు విజయవంతంగా అమలు చేసినా ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పక్కనబెట్టేసిందన్నారు. ఇప్పుడు దాన్ని పునరుద్ధరించాలని చంద్రబాబు నిన్న కార్యదర్శుల సమావేశంలో అధికారుల్ని ఆదేశించారన్నారు.దీనికి కొనసాగింపుగా ఇవాళ రంజాన్ మాసానికి సంబంధించి ప్రభుత్వం మరో ఉత్తర్వు జారీ చేసింది. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు ప్రభుత్వ ఆఫీసుల నుంచి ఓ గంట ముందుగానే ఇంటికి వెళ్లేందుకు అనుమతి ఇస్తూ ఇవాళ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. వచ్చే నెల 2 నుంచి 30వ తేదీ వరకూ రంజాన్ మాసం మొత్తం ఇలా అన్ని ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు గంట ముందు ఇళ్లకు వెళ్లేందుకు అవకాశం కల్పించిందన్నారు. ఇందులో టీచర్లు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు, గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ఇలా అందరికీ వెసులుబాటు ఇచ్చారన్నారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల విరమణ సందర్భంగా ఈ వెసులుబాటు ఇచ్చారన్నారు.

# పాములపాడులో అజంతా వైన్స్ షాప్ ను ప్రారంభించిన

## జై గౌడ సేన జాతీయ అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్.

పాములపాడు ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్):- పాములపాడులో గట్టు.శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అజంతా వైన్స్ షాప్ ను జై గౌడ సేన జాతీయ అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్, గౌడ సంఘాల నాయకులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జై గౌడ సేన జాతీయ అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు సూర్యనారాయణ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గట్టు శంకర్ గౌడ్ లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గౌడ కులస్తుల అభివృద్ధి కొరకు రిజర్వేషన్ల ప్రకారం, ఈ బ్రాండ్ షాపులను మాకు కేటాయించడం జరిగిందని అన్నారు. నంద్యాల జిల్లాలోని, పాములపాడు మండలంలో కొందరు చోటా- మోటా నాయకులు మా గౌడ కులస్తులకు వచ్చిందనే కక్షతో లైసెన్సులు రాకుండా అడ్డుకోవడం, ఇక్కడ వైన్ షాపు పెట్టకూడదు, అక్కడ పెట్టకూడదని అని బెదిరింపులకు గురి చేయడము చాలా




దుర్మార్గమన్నారు. పూర్వం నుండి గీత కార్మికులుగా , కులవృత్తినీ చేస్తూ వస్తున్న మా గౌడ కులస్తులు, ప్రభుత్వాలకు ఆదాయాన్ని తెచ్చి పెడుతున్నారని అన్నారు. మేము కూడా తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కొరకు ఓట్లు వేసి గెలిపించామని, మాకు దౌర్జన్యపరుల నుండి రక్షణ కల్పించాలని అన్నారు. ఇటువంటి వ్యవహారాలు జరగకుండా నంద్యాల ఎంపీ, స్థానిక ఎమ్మెల్యే దౌర్జన్యం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని, గౌడ కులస్తుల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల నాయకులు వేంపెంట కంభం. మోహన్ గౌడ్, నాగేంద్ర గౌడ్, ఎల్లా గౌడ్, ప్రవీణ్ గౌడ్, లచ్చ గౌడు, నాగేంద్ర గౌడు, ఇతర రాష్ట్ర, జిల్లా, మండల గౌడ సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, అజంతా వైన్స్ షాప్ ప్రారంభోత్సవానికి రావడం జరిగింది.

# అస్సాం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిశ్వశర్మ తో సమావేశమైన

## వేంపెంట గ్రామ అంతర్జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు.

పాములపాడు ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్):-పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన అంతర్జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు సింగపూర్ లో జరిగిన సమావేశంలో అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మతో సమావేశం కావడం జరిగింది. ఈ సందర్భంగా సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు మాట్లాడుతూ సింగపూర్ లోని, షాంగ్రి- లా హోటల్లో జరిగిన వివిధ కంపెనీల ప్రతినిధుల సమావేశంలో పాల్గొనడానికి ఇక్కడికి వచ్చిన ఇండియా హై కమిషనర్ హెచ్.ఇ. డాక్టర్ శిల్పక్ అంబులె , అస్సాం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిశ్వ శర్మ లకు ఘనంగా ఆహ్వానం పలకడం




జరిగిందన్నారు. వారితో కలిసి చర్చ సమావేశంలో నేను పాల్గొనడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అస్సాం ముఖ్యమంత్రి సింగపూర్ వివిధ కంపెనీల ప్రతినిధులకు మా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరడం జరిగింది. అనంతరం అందరితో కలిసి విందు భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సాంస్కృతిక కళాసారధి ప్రెసిడెంట్- రత్నకుమార్, కార్యవర్గ సభ్యులు సుబ్బు, బాలు, శ్రీరామ్, తెలంగాణ కల్చరల్ సొసైటీ ప్రెసిడెంట్- కడప.రమేష్, వైస్ ప్రెసిడెంట్- దుర్గ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు శివ,సుగుణాకర్ రెడ్డి, సింగపూర్ తెలుగు సమాజం కార్యవర్గ సభ్యులు, తదితర స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# మురుగు కాలువల నిర్మాణానికి చర్యలు

## నగరపాలక మేనేజర్ ఎన్.చిన్నరాముడు



కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి13 (రిపబ్లిక్ న్యూస్):నగరంలో అవసరమైన చోట్ల మురుగు కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కార్యాలయ మేనేజర్ ఎన్.చిన్నరాముడు అన్నారు. గురువారం నగరపాలక కార్యాలయంలో ఆయనను 29వ వార్డు వెంకటేశ్వర నగర్ వాసులు, భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు కలిశారు. ఆంజనేయ స్వామి గుడి వెళ్ళే రహదారిలో మురుగు కాలువలు లేక మురుగునీరు రహదారిపైకి వస్తుందని వారు మేనేజర్ దృష్టికి తీసుకొచ్చారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీనివాసరావు, స్థానికులు సులోచనమ్మ, పద్మ, జయలక్ష్మి, రాజు, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వే ను నిర్వహించిన న్యాయమూర్తి




**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి ఆదేశాల మేరకు గురువారం న ఇల్లూరు నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నుండి ఇందిరా గాంధి నగర్ వరకు ఇంటింటి సర్వే నిర్వహించిన న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి ఆదేశాల మేరకు లీగల్ సర్వీసెస్ వారు ఇంటింటి సర్వే నిర్వహించడానికి న్యాయవాదులు, పారా లీగల్ వలుంటీర్లు, ఆశ వర్కర్ ర్లు , ఎ.ఎన్.ఏం.,లు, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్లచే టీమ్లను ఏర్పాటుచేసి కర్నూలు మరియు నంద్యాల జిల్లాల లో సోమవారం అనగా ఫిబ్రవరి 10 నుండి 24 తేదీ వరకు జరిగే సర్వేలో ప్రాథమిక దశ లో గుర్తించ గలిగిన వైకల్యాలను ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో గల డి. ఈ. ఐ. సి. సెంటర్ కు పంపించడం జరుగుతుందన్నారు. శారీరక, మానసిక, వినికిడి, గ్రహణ ముగ్రి,మాట ఉచ్చారణ సమస్యలు గల పిల్లలను డి. ఈ. ఐ. సి. సెంటర్ ద్వారా ఉచితంగా పరిష్కరించి చిన్నారుల జీవనం ను మెరుగు పరచడమే లక్షముగా ఈ సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నిర్మల, శివ సుదర్శన్, డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు,ప్యారా లీగల్ వాలంటీర్స్ హేమంత్, గోపి , డైస్ సెంటర్ మేనేజర్ ఇర్ఫాన్,అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ సౌమ్య,ఏ. ఎన్. ఎం లు బుజ్జమ్మ, జీవిత, ఆశ వర్కర్స్ ప్రశాంతి, పుష్పవతి,అంగన్వాడీ వర్కర్ శకుంతల పాల్గొన్నారు.

# ఇందిరా గాంధి నగర్ నందు పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని పరిశీలించిన న్యాయమూర్తి



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ఇందిరా గాంధి నగర్ నందు పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి అక్కడి సౌకర్యాలు, పరిశుభ్రతను పరిశీలించారు. అడిగి వారికీ అందించే భోజన వసతి సదుపాయలను గురించి తెలుసు కొన్నారు . ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు నిర్మల,శివాసుదర్శనం, డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు తదితరులు పాల్గొనారు.

# డాక్టర్ శంకర్ శర్మ ఆధ్వర్యంలో సరోజిని నాయుడు జయంతి వేడుకలు..

**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్)**



కర్నూలు లోని సాయి గురుదత్త పాలిక్లినిక్ లో సరోజిని నాయుడు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సరోజినీ నాయుడు ఫిబ్రవరి 13వ తేదీ 1879 సంవత్సరంలో జన్మించారు. ఈమె మహిళా సాధికారత కోసం చేసిన కృషి చేయడం వల్ల సరోజిని నాయుడు జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా నిర్వహిస్తారని కర్నూలుకు చెందిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ తెలిపారు. ఈసందర్భంగా డాక్టర్ శంకర్ శర్మ సరోజిని నాయుడు గొప్పతనాన్ని కొనియాడారు. భారత కోకిల (నైటింగేల్ ఆఫ్ ఇండియా) గా ప్రసిద్ధి చెందిన ఈమె స్వాతంత్ర్య సమరయోధురాలు, కవయిత్రిగా మహిళల అభివృద్ధి కోసం పాటుపడ్డారని డాక్టర్ శంకర్ శర్మ తెలిపారు. సరోజిని నాయుడు స్వాతంత్ర్య ఉద్యమంలో చాలా సార్లు జైలు కు వెళ్లారని తెలిపారు.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొట్టమొదటి మహిళా గవర్నర్ గా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి పనిచేశారన్నారు. సరోజిని నాయుడు జయంతి సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. మహిళలు బాగా చదువుకొని అభివృద్ధి చెందితే ఆ దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.

# వినియోగదారుల హక్కులను పరిరక్షించాలి

## ఆకస్మిక తనిఖీలు నిర్వహించి మోసాలను అరికట్టాలి

## అవగాహన కార్యక్రమాలతో పాటు చట్టాలను అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్) వినియోగదారుల హక్కులను పరిరక్షించే విధంగా ఆయా ప్రభుత్వ శాఖలు గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వినియోగదారుల రక్షణ మండలి ( సమావేశాన్ని నిర్వహించారు..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్యావసర వస్తువులు, కూరగాయలు అమ్మే దుకాణాలను నిత్యం తనిఖీ చేస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు ..హొటళ్ళు,సూపర్ మార్కెట్లు, ఎంఎల్ఎస్ పాయింట్స్, పెట్రోల్ బంక్లు,మార్కెట్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, తూకాల్లో మోసాలు, కల్తీ ఆహారం, ఎంఆర్పీ కంటే అధిక ధరలకు విక్రయం లాంటి మోసాలను అరికట్టాలని అధికారులను ఆదేశించారు.. ఇందుకోసం సబ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఈ కమిటీల్లో సంబంధిత శాఖల అధికారులతో పాటు కన్స్యూమర్ కౌన్సిల్ సభ్యులు కూడా ఉండాలని సూచించారు..

వ్యవసాయ మార్కెట్లలో మిర్చి, పత్తి , ఇతర ధాన్యాల సేకరణ సమయంలో పెద్ద ఎత్తున జరిగే అమ్మకాల్లో తూకాల్లో ఎక్కువ మోసాలు జరిగే అవకాశం ఉన్నందున రైతులకు అన్యాయం జరగకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..లక్ష్యాలకు మించి తనిఖీలు నిర్వహించి, అక్రమాలు చేసే వారిపై కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు..కేసు నమోదు చేసి, కేవలం రూ.5 వేలు ఫైన్ వేస్తే చాలదని, కఠిన చర్యలు తీసుకునే విధంగా ఐపీసీ సెక్షన్లను అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..వినియోగ దారులకు అవగాహన కార్యక్రమాలతో పాటు చట్టాలను కూడా అమలు పరచాలని కలెక్టర్ ఆదేశించారు. దుకాణాలకు ట్రేడ్ లైసెన్స్ మంజూరు చేసే సమయంలో సదరు దుకాణాల్లో వినియోగదారులకు కనీస సదుపాయాలు కల్పిస్తున్నారా ?లేదా? పరిశీలించాలని మునిసిపల్ కమీషనర్ లను ఆదేశించారు..అన్ని ప్రభుత్వ సంస్థల్లో తాగునీటి ఏర్పాటు వంటి కనీస వసతులను ఏర్పాటు చేయాలని, అలాగే ప్రైవేట్ సంస్థల్లో కూడా ఏర్పాటు చేసే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..హాస్పిటల్స్ లో దివ్యాంగుల కోసం ర్యాంపులు, తాగునీటి వంటి వసతులను ఏర్పాటు చేయాలన్నారు.. స్కానింగ్ సెంటర్ల లో తగిన సదుపాయాలు కల్పించాలని, అదే విధంగా పత్రికల్లో వస్తున్న ఫిర్యాదులను పరిగణన లోకి తీసుకుని తగిన చర్యలు తీసుకోవాలని అడిషనల్ డిఎంహెచ్వో ను ఆదేశించారు.. వేసవి కాలం వస్తున్నందున డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ లను కూడా తనిఖీ చేసి నిర్దేశించిన ప్రమాణాలు ఉన్నాయా లేదా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..శానిటేషన్, తాగునీటి సరఫరా సక్రమంగా ఉండేలా, క్లోరినేషన్ పరీక్షలు చేసేలా చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ లను ఆదేశించారు..మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ వాహనాల ద్వారా సరుకులు తూకం చేసేటపుడు గోనె సంచులు వేయడం వల్ల వినియోగదారులు నష్టపోతున్నారని సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా తూకాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఎస్వో ను ఆదేశించారు. వినియోగదారులు కూడా మోసాలు జరిగినప్పుడు మౌనంగా ఉండకూడదని, ప్రశ్నించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.. గ్యాస్ సిలిండర్ కు వాచర్ వేయకుండా సరఫరా చేస్తున్నట్లు సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, గ్యాస్ ఏజెన్సీ లకు తగిన చర్యలు తీసుకునేలా ఉత్తర్వులు జారీ చేయాలని కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ను ఆదేశించారు..

లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ,హెల్త్, ఆర్టీసీ, మున్సిపాలిటీ లు తదితర అన్ని శాఖలు వినియోగదారుల హక్కులకు భంగం కలగకుండా గట్టిగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. వచ్చే సమావేశం నాటికి అన్ని శాఖలు యాక్షన్ టేకన్ రిపోర్ట్ లు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారులకు అవగాహనా కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.. 220 పాఠశాలలో కన్స్యూమర్ క్లబ్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. ఆయా శాఖల ఆధ్వర్యంలో హొటళ్ళు, బస్ స్టాండ్లు తదితర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు అదనపు మున్సిపల్ కమీషనర్ ఆర్జీవీ కృష్ణ, ఆదోని మున్సిపల్ కమీషనర్ కృష్ణ, వినియోగదారుల సంఘం కార్యదర్శి శివమోహన్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజా రఘువీర్, ఫుడ్ సేఫ్టీ అధికారి రాజగోపాల్ రాజు, అదనపు డిఎంహెచ్ఓ డా.భాస్కర్, ఆర్టీసి ఆర్ఎం శ్రీనివాసులు, ఆర్టీఓ లాల్ సింగ్ చౌహాన్, వినియోగదారుల పరిరక్షణ మండలి కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్పిటల్స్ లో నర్సింగ్ స్టాప్ కు అరోగ్య ఉద్యోగా భద్రత కల్పించాలి.

**ప్రైవేట్ హాస్పిటల్ లో నర్సింగ్ స్టాఫ్ ను విద్యా అర్వత ఉన్న వారిని తీసుకోవాలి.**

**జిల్లా వైద్య అధికారుల నిర్లక్ష్యం.. నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న వైనం.**

**నర్సెస్ &నర్సింగ్ విద్యార్థి నాయకుడు భాస్కర్ నాయుడు డిమాండ్.**



కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్) ఫ్లోరెన్స్ నైటింగేల్ నర్సెస్ నర్సింగ్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ నాయుడు మాట్లాడుతూ.కర్నూల్ లోని ప్రైవేట్ హాస్పిటల్స్ లో కచ్చితంగా నర్సింగ్ స్టాఫ్స్ ను తగిన విద్య అర్హత ఉన్నవారినే తీసుకోవాలి. చాలా హాస్పిటల్స్ లో యాజమాన్యం లాభం కోసం అరహులు కానీ ఇంటర్మీడియట్, పదవ తరగతి డిగ్రీ పాసైన, ఫెయిల్ అర్హులు కాని వారితో 6,7,8 వెలు, జీతాలు ఇచ్చి అలాగే నర్సింగ్ పూర్తి కానటువంటి విద్యార్థులతో వైద్య సేవలకు ఉపయోగించుకుంటున్నారు. మరియు అర్హత ఉన్నవారిని కూడా చాలిచాలని జీతాలు ఇచ్చి పని ఒత్తిడికి గురిచేస్తున్నారు. ఇంకా చదివిన వారికి చదవని వారికి విలువ ఒకటేనా..?కనీసం అవగాహన లేకుండ ఉంటే ఎలా..? ఎంతో మంది పేద ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. కారణమేమనగా ఏం అయినా అంటే రోగికి ఆపరేషన్ జరిగే ముందు జరిగిన తర్వాత ఏమైనా మాకు సంబంధం లేదు అని కౌన్సెలింగ్ అని సంతకాలు మరియు వీడియోలు తీసుకుంటున్నారు హాస్పటల్ యాజమాన్యం. అయితే వైద్య విద్యార్థుల పరిస్తితి ఏంటి...? ఎంతోమంది రాష్ట్రాన్ని వదిలి బయట రాష్ట్రాలకు హాస్పిటల్లో పనిచేయడానికి వెళు న్నారు ఎందుకంటే లేబర్ఆక్ట్ ప్రకారం వేతనాలు కూడా ఇవ్వడం లేదు. హాస్పిటల్స్ లో కనీస వసతులు ఫైర్, ఎమర్జెన్సీ ఎక్సిట్, డాక్టర్స్ లేకుండ కూడా ఆపరేషన్లు సర్జరీలు ఎన్నెన్నో జరుగుతున్నాయి ఎవరు అనుభవం కలిగిన వారు ఉంటే వాళ్ళే డాక్టర్లు. జిల్లా వైద్యాధికారులకు రాష్ట్ర ప్రభుత్వానికి ఒకటే తెలియజేస్తున్న రాష్ట్రంలోని నర్సుల సమస్యలను పరిష్కరించాలి.అలాగే ప్రైవేట్ హాస్పటల్లో పని చేస్తున్న నర్సులు తమ ప్రాణాలను లెక్కచేయకుండా రాత్రనక పగలనక హాస్పిటల్ యాజమాన్యం పని ఒత్తిడితో ఇష్టం వచ్చినట్టు డబల్ డబల్ షిఫ్టింగ్ వేస్తూ నర్సులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపాడుతూ సమాజానికి ఆదర్శవంతమైన జీవితం జీవిస్తున్న ప్రైవేట్ నర్సులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం నర్సులకు ప్రత్యేక స్థానం కల్పించాలి..లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలియజేశారు.

# రహదారి నిర్మాణానికి శంకుస్థాపన





**కల్లూరు, ప్రతినిధి ఫిబ్రవరి13 (రిపబ్లిక్ న్యూస్):**కల్లూరు అర్బన్ 19వ వార్డులోని గౌతమి నగర్‌లో రూ.24 లక్షలతో సిసి రహదారి నిర్మాణానికి గురువారం నగరపాలక మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యే చరిత రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఈ జి.రాజశేఖర్, ఎంఈ శేషసాయి, డిఈఈ నరేష్, ఏఈ భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలంటే భయం పోగొట్టేందుకే ప్రతిభ పరీక్షలు





**వెలుగోడు ఫిబ్రవరి 13 రిపబ్లిక్ న్యూస్.**

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్షలంటే భయం పోగొట్టేందుకే వారికి వెలుగోడు స్టూడెంట్స్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జిబిఎం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ విశ్రాంత ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి సతీమణి రాములమ్మ జ్ఞాపకార్థం ప్రతిభపరీక్షలు నిర్వహిస్తున్నామని ఆర్గనైజేషన్ సభ్యులు తెలిపారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలో చదువుతున్న తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియం 187మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలంటే విద్యార్థులు ఆందోళనకు గురవుతుంటారన్నారు. పబ్లిక్ పరీక్షల కంటే ముందే ఇలాంటి ప్రతిభ పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు కొంత మేర భయం తగ్గుతుందన్నారు. పబ్లిక్ పరీక్షలంటే భయపడాల్సిన పని లేదని, సాధారణ పరీక్షల వలె భావించి, ప్రశ్నాపత్రం చూసిన వెంటనే హడావుడిగా సమాధానాలు రాయకుండా. ముందుగా ప్రతి ఒక్క విద్యార్థి ప్రశ్నా పత్రాన్ని ప్రశాంతంగా పూర్తిగా చదవాలన్నారు. అనంతరం బాగా వచ్చిన సమాధానాలను సీరియల్ నెంబర్ వేస్తూ సమాధానాలు రాయాలన్నారు. మధ్యాహ్నం నుండి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ హెడ్డే పర్యవేక్షణలో ఉపాధ్యాయులతో ప్రశ్నపత్రాల మూల్యాంకన నిర్వహించారు ఇంగ్లీష్ మీడియంలో టాపర్ గా లిటిల్ ఏంజిల్స్ పాఠశాల విద్యార్థి, ద్వితీయ మరియు తృతీయ టాపర్లుగా జి బి ఎం విద్యార్థులు, తెలుగు మీడియంలో వరుసగా 1,2 ,3 వెలుగోడు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు, ఉర్దూ మీడియం లో ఒకటి, మూడు వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉర్దూ మీడియం రెండవ విజేతగా రేగడ గూడూరు జిల్లా పరిషత్ ఉర్దూ విద్యార్థులు నిలిచారన్నారు.వారికి బహుమతి ప్రధానం తేదీని ప్రకటించి బహుమతులు ప్రధానం చేయబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో లిటిల్ ఏంజెల్స్ కరస్పాండెంట్ డాక్టర్ ఎం ఎఫ్ ఇమ్మానియేల్, బృందావనం కరస్పాండెంట్ కె ఫయాజ్ అలీఖాన్, ఉపాధ్యాయులు రవిశంకర్, సయ్యద్ మొయినుద్దీన్, ఎంఎండి ఫైజుల్లా,మక్బూల్, ఫకీర్ అహ్మద్, అనిల్, జే నూరుల్ అమీన్, దర్గయ్య, ఎస్ అహ్మద్ హుస్సేన్, ఎహసాన్, సర్దార్, మాజీ ఎంపీపీ సీత మహాలక్ష్మమ్మ, లాయర్ లక్ష్మీనారాయణ, తెదేపా నాయకులు శివశంకర్ రెడ్డి, ఖలీల్ ఖాన్, ఓసా నాయకులు జయరాం రెడ్డి, సుల్తాన్ మొహిద్దిన్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.


# ఇళ్ల స్థలాల కోసం వెళ్ళిన పేదలపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

## యం డి ఆనంద్ బాబు ,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్)** తాండ్రపాడు గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 330, 344లో ఉన్న 18 ఎకరాల భూమిలో ఇల్లలేని పేదలు కొట్టాలు వేసుకుంటుంటే వారిపై దౌర్జన్యం చేయడం సరైంది కాదని, దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి ఆనంద్ బాబు, సిపిఎం కర్నూలు మండల కార్యదర్శి హుస్సేనయ్య, మండల నాయకులు రాఘవేంద్ర, ఎన్ జి కృష్ణ డిమాండ్ చేశారు.దాడికి గురైన బాధితులను గురువారం ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వెళ్లి పరామర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇస్తామన్న క్యాబినెట్ హామీని వెంటనే అమలు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనులు లేక, బతికే అవకాశం లేని పేదలు బాడుగ ఇళ్లల్లో ఉంటూ కర్నూలు జిల్లా కేంద్రంలో వేల సంఖ్యలో పేదలు నివసిస్తున్నారన్నారు. పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న ధరలను భరించలేక ఇళ్ల స్థలాల కోసం అధికారులకు అర్జీలు ఇచ్చి అలసిపోయి, నిన్న తాండ్రపాడు పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిలో ఇండ్లు వేసుకుంటే అక్కడ, పేదలపై గ్రామంలో పెత్తనం వహించే వ్యక్తులు, మహిళలు అని కూడా చూడకుండా విచక్షణారహితంగా దాడి చేయడం దుర్మార్గమైన చర్యగా వారు ఖండించారు. గ్రామ సర్పంచ్ మా గ్రామం వాళ్లకు ఇచ్చిన తర్వాత మిగిలిన వారు వేసుకోండి అని మాట్లాడడం, ఎవరిని మోసం చేయడానికి అని ఎద్దేవా చేశారు. ఐదు సంవత్సరాల పదవిలో ఎందుకు గ్రామ ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇప్పించలేకపోయారు అని ప్రశ్నించారు. అర్హులైన పేదలు ఎవరైనా సరే ఇల్లు లేదు అని తెలిస్తే వారికి ఇళ్ల స్థలం కేటాయించాల్సిందేనని వారు డిమాండ్ చేశారు. లేనిచో ఇల్లు లేని పేదలందరినీ కలుపుకొని మరింత పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# క్లస్టర్ సమావేశాలపై విద్యాశాఖ కమిషనర్ మార్గదర్శకాలపై సమావేశం



కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్) జిల్లా వ్యాప్తంగా డిప్యూటీడీఈవోలు మండల విద్యాధికారులు 1%ఽ%2, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు తెలియజేయడమేమనగా క్లస్టర్ సమావేశాలపై విద్యాశాఖ కమిషనర్ నిర్దిష్టమైన మార్గదర్శకాలపై సమావేశం నిర్వహించి సూచనలు చేసి ఉన్నారు. ప్రధానంగా చర్చించిన విషయం క్లస్టర్ విధానంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి. ఈ విధానం వల్ల పాఠశాలలు బలోపేతమై నైపుణ్యవంతమైన విద్య అందేందుకు చేపట్టాల్సిన అన్ని చర్యలు సూచించడమైనది. విద్యార్థుల నమోదు మొదలుకొని నాణ్యమైన అందించే వరకు ఈ క్లస్టర్లు ఉపయోగపడతాయని భావిస్తున్నారు. క్లస్టర్ విధానంలో విద్యార్థుల నమోదు కొరకు ఎన్రోల్మెంట్ డ్రైవ్, విద్యార్థుల ప్రగతి, పాఠశాలల అవసరత నాణ్యమైన బోధన వంటి అంశాలన్నీ చర్చించబడతాయి. సబ్జెక్టు వారీగా విద్యార్థి వారిగా ప్రతి విషయం చర్చించడం అవసరమని భావించడమైనది. ప్రణాళిక బద్ధంగా సిలబస్ ను పూర్తి చేయడం, పాఠ్య ప్రణాళికలు, మోడల్ లెసన్ తయారీ, పిల్లల గ్రేడింగ్ చర్చించడం జరుగుతుంది. ఏ తరగతి కా తరగతి లో విద్యార్థుల ను గ్రేడింగ్ వారీగా విభజించి %జ% మరియు %ఙ% విద్యార్థులను గుర్తించాలి. వాళ్లు ప్రగతి సాధించేందుకు ఎటువంటి చర్యలు చేపట్టాలి ఎటువంటి విధానాలు అమలు చేయాలి పాఠ్యాంశాలు అవలీలగా అర్థమయ్యేందుకు చేపట్టాల్సిన అన్ని ప్రణాళికలు అమలు చేయాలి. తదుపరి క్లస్టర్ సమావేశానికి అంతా ప్రతి అంశంలోనూ పురోగతిపై చర్చించాలి. సిలబస్ పూర్తికానియెడల క్లస్టర్ సమావేశానికంతా ప్రైవేట్ క్లాసులు తీసుకొని పూర్తి చేయాలి. క్లస్టర్ విధానం, అమలు పనితీరుపై ఆచరణాత్మక ప్రణాళికలు ఉండాలి. వ్యాయామ ఉపాధ్యాయులు కూడా క్లస్టర్ సమావేశాల్లో పాల్గొని వారికి హెల్త్ మేనేజ్మెంట్ పై సమావేశం నిర్వహించాలి. ఉపాధ్యాయుల నైపుణ్యాలను విద్యార్థుల ప్రగతికి ఏ విధంగా వినియోగించాలో అనుభవాలపై చర్చించాలి. క్లస్టర్ సమావేశానికి నిర్దేశించిన సమయాన్ని అకడమిక్ అంశాల పై మాత్రమే దృష్టి సారించాలి. క్లస్టర్ సమావేశాలపై టైం టేబుల్ అందరికీ పంపడం జరుగుతుంది.

# నేషనల్ హైవే నిర్మాణం పనులను వేగవంతం చేయాలని ఆదేశించిన మంత్రి



**పాణ్యం,ఫిబ్రవరి,13,రిపబ్లిక్ న్యూస్:** ,పాణ్యం ,నియోజకవర్గం లోని తమ్మరాజుపల్లె వద్ద జరుగుతున్న జాతీయ రహదారి పనులను రాష్ట్ర మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. రహదారి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, వాహనాదారులకు సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని ఎన్‌హెచ్ అధికారులను మంత్రి ఆదేశించారు.

# జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో 36వ జాతీయ రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు

**ఎంవిఐ, కె రవీంద్ర కుమార్,**





కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 13 రిపబ్లిక్ న్యూస్ కర్నూలు జిల్లా కర్నూలు మండలం బి తాండ్రపాడు గ్రామం లోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల కార్యక్రమాలు 28వ రోజు కొనసాగుతున్నాయి, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంత కుమారి ఆదేశాల మేరకు నిర్వహించారు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె రవీంద్ర కుమార్, పర్యవేక్షణలో రోడ్డు భద్రత సదస్సు కొనసాగింది, ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కంపెనీల మేనేజర్లు, సర్వేర్స్, ఇన్సూరెన్స్ ఏజెంట్లు మరియు డ్రైవర్లు, ప్రజలు వాహనదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా, డ్రైవర్లకు వాహనాదారులకు రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంపూర్ణ అవగాహన కల్పించరు. అనంతరం ఇన్సూరెన్స్ కంపెనీల మేనేజర్లు మాట్లాడుతూ వాహనదారులు వాహనలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ ను కట్టుకోవాలని వాహన యజమానులకు తెలియజేశారు. వాహనానికి సంబంధించిన రికార్డు కరెక్టుగా ఉండి ఇన్సూరెన్స్ ఉంటే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వాహంలో ఉండే మనుషులకు మరియు వాహనం ఎదుటివారికి గాయపడిన, చనిపోయిన వారికి ఇన్సూరెన్స్ కంపెనీ వారు గాయపడిన, చనిపోయిన, కుటుంబానికి ప్రమాద బీమాను అందిస్తారు. వాహన రికార్డులో ఏ ఒక్కటి లేకున్నా ప్రమాద బీమా వర్తింపదని వారు అన్నారు. కొత్త వాహనాలు కోన్నప్పుడు ఫుల్ ఇన్సూరెన్స్ కట్టిస్తారు, దాని తర్వాత రెండు మూడు సంవత్సరాల తర్వాత వాహనాలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ను తప్పనిసరిగా కట్టుకోవాలని యజమానులకు తెలిపారు. వివాహనాలకు ఇన్సూరెన్స్ కట్టేటప్పుడు వాహనానికి సంబంధించిన రికార్డు అనగా ఆర్సి బుక్, పొల్యూషన్, రోడ్డు పర్మిట్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి అని తెలిపారు. ఇన్స్పెక్టర్లు మాట్లాడుతూ మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, రాష్ డ్రైవింగ్, అధిక వేగం అత్యంత ప్రమాదకరమన్నారు, వాహనదారులు మత్తు పదార్థాలు, మరియు మద్యం సేవించి వాహనం నడపకూడదన్నారు, ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాం డ్రైవింగ్ చేయడం ఎంతో ప్రమాదకరమన్నారు. అదే విధంగా కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ ను ధరించడం దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ సర్వేర్ ఎంఎ ఆఫీజ్, ఎమ్మెస్ఎ మోటర్ కంపెనీ మేనేజర్స్ షకీల్ అహ్మద్, ఇలియాజ్ అహమ్మద్, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ మేనేజర్ కృష్ణ, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ శబజ్ మహమ్మద్, లిబర్టీ జనరల్ ఇన్సూరెన్స్ మేనేజర్ సుంకన్న, బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ సేల్స్ విజయ్ కుమార్, సేల్స్ మేనేజర్ మహబూబ్ బాషా, ఇఫ్కో టోకియా క్లెయిమ్స్ మేనేజర్ ఇంతియాజ్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కే రవీంద్ర కుమార్ ఎం బి సుధాకర్ రెడ్డి. నాగరాజు నాయక్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు వి. బాబు కిషోర్, గణేష్ బాబు, ట్రాన్స్పోర్ట్ హెడ్ కానిస్టేబుల్లు చలపతి, వి. విజయ భాస్కర్, మరియు హెూమ్ గార్డు. డ్రైవర్లు మరియు యజమాన్యం, ఇతర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన వైద్యశాల 24వ నంబర్ లాబ్ దగ్గర గందరగోళాన్ని నివారించాలి - డివైఎఫ్ఐ





**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 13 రిపబ్లిక్ న్యూస్**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వివిధ రకాల జబ్బులకు రక్త పరీక్షలు డాక్టర్లు రాస్తే పరీక్షల కోసం 24 నంబరు 33 నెంబర్ లో ఎక్కడ షాంపులు కలెక్షన్ ఉంటుంది ఎక్కడ పరీక్షలు చేస్తారు. ఎక్కడ రిపోర్టు తీసుకోవాలో తెలియక ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఈ గందరగోళాన్ని నివారించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ ప్రకటనలో కోరారు. పరీక్షల కోసం వెళ్తే ఫస్ట్ ఫ్లోర్లో ఉన్నట్టు నంబర్స్ వేశారు. పైనికి వెళ్లిన పేషెంట్ల బంధువులను రక్త పరిష్యం కోసం వెళ్ళిన వారిని గ్రౌండ్ ఫ్లోర్ లో శాంపుల్ కలెక్షన్ కోసం పంపుతున్నారు. శాంపుల్ కలెక్షన్స్ సందర్భంగా రిజిస్ట్రేషన్ చాలా గందరగోళంగా ఎవరు చేస్తున్నారో కూడా తెలియనటువంటి పరిస్థితి ఉంటుంది. అలాగే రిపోర్ట్స్ సాయంత్రం మూడు గంటలకు ఇస్తామని ఉదయం చెబుతున్నారు. 3:40 గం. ని. అయినా అక్కడ ఎవరు రిపోర్ట్స్ ఇవ్వడానికి రాకపోవడంతో ప్రజలు పెద్ద ఎత్తున బార్లు తీరి ఎదురు చూసే పరిస్థితి ఏర్పడుతుంది. తీరిగ్గా రిపోర్ట్స్ ఇవ్వడానికి 4 గంటలకు వచ్చిన చాలా గందరగోళంగా ఒక పేరు చదివితే వారికి వినిపించక, రిసిప్ట్ తీసుకొని రిపోర్టు కోసం వెతుకుతే ఐదున్నర గంటలు అయినా రిపోర్టు చేతికి వచ్చే పరిస్థితి లేదు. సర్వజన వైద్యశాల అధికారులు 24 నంబర్ ల్యాబ్ దగ్గర రక్త పరీక్షల శాంపుల్ కలెక్షన్ పరీక్షలు రిపోర్టులు ఇచ్చే విధానాన్ని పరిశీలించి వెంటనే తగు చర్యలు తీసుకొని రక్త పరీక్షల కోసం వచ్చే వారికి ఇబ్బంది లేకుండా ఎక్కడ ఏ పరీక్షలు జరుగుతున్నాయో బోర్డులు ఏర్పాటు చేయాలని, గంటల తరబడి రిపోర్టుల కోసం గుంపులు గుంపులుగా వేచి చూడకుండా క్రమ పద్ధతిలో రిపోర్ట్స్ అందించాలని డిమాండ్ చేశారు.

# ఉన్నత విద్యను దూరం చేసే కామన్ పీజీ సెట్ ను రద్దు చేయాలి

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్.




**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 13 రిపబ్లిక్ న్యూస్**
ఎన్నికలకు ముందు పీజీసెట్ నిర్వహణ గురించి ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడం హేయమైన చర్యాని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప అబ్దుల్లా అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఒక సమావేశంలో మాట్లాడుతూ 2021 ముందు పీజీ సెట్ ల నిర్వహణ యూనివర్సిటీకి యూనివర్సిటీ పీజీ ప్రవేశాలు నిర్వహించేవారు అని 2021 లో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా మరియు కరోనా సాకుతో ఉమ్మడి పీజీ ప్రవేశాలకు ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో నిర్వహించడం ప్రారంభించారు. ఇలా ఉమ్మడి పీజీ ప్రవేశాలు నిర్వహించడం ద్వారా 2021 నుంచి 2024 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి విశ్వవిద్యాలయాల్లో 30 నుంచి 40% అడ్మిషన్స్ లేక యూనివర్సిటీలన్నీ విలవిల్లాడి పోతున్నాయని తెలిపారు. 2024 ఎన్నికల హామీల సందర్భంగా అప్పటి తెలుగుదేశం పార్టీ నాయకులు నారా లోకేష్ ఉమ్మడి పీజీ అడ్మిషన్లను రద్దుచేసి యూనివర్సిటీకి , యూనివర్సిటీ ప్రవేశాలు పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామని ఆనాడు విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది, కానీ 8వ తేదీ ఫిబ్రవరి న రాష్ట్రవ్యాప్తంగా జగనున్న వివిధ కోర్సులకు సంబంధించిన ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేశారు, అందులో పీజీ సెట్ ఉమ్మడిగానే ఉందని ఏ యూనివర్సిటీకి యూనివర్సిటీ పీజీ సెట్ లేదని వారు తెలిపారు. గత ప్రభుత్వం విధానాల్ని ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తూ ఉన్నత విద్యను ప్రైవేటైజేషన్ కార్పొరేటైజేషన్ కమ్యూనలైజేషన్ అనే ఉద్దేశంతో వచ్చిన నూతన జాతీయ విద్యా విధానం నాన్నే కొనసాగిస్తున్నారని వారు మండిపడ్డారు. ఇప్పటికే విశ్వవిద్యాలయాల్లో ఉమ్మడి పీజీ ప్రవేశం నిర్వహించడం ద్వారా సగానికి సగం పైగా డిపార్ట్మెంట్లో అడ్మిషన్స్ లేక విలవిల్లాడిపోతున్న సందర్భంగా మళ్లీ ఉమ్మడి పీజీ ప్రవేశం నిర్వహించడం అనేది యూనివర్సిటీలను ప్రైవేట్ పరం చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు అని వాళ్ళు తెలిపారు. ఇప్పటికైనా విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని కాపాడే విధంగా ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ ప్రవేశాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకొని ఉమ్మడి పీజీ ప్రవేశాలను రద్దు చేయాలని, నారా లోకేష్ హామీని నిలబెట్టుకోవాలని వాళ్ళు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు అబూబక్కర్ సాయి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాల పైన అవగాహన అవసరం






కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్) స్థానిక క్లస్టర్ విశ్వవిద్యాలయ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల(పు) లో శ్రీమతి సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు డిస్ట్రిక్ట్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సి. సరళా దేవి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కళాశాల మహిళా సాధికారిక విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ఇందిరా శాంతి అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ఇందిరా శాంతి మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీ విద్య ప్రాముఖ్యతను తెలుపుతూ,స్త్రీ ల పట్ల జరుగుతున్న అవాంఛనీయ సంఘటనలు ఖండించారు. స్త్రీల విషయంలో వివక్ష చూపడం సరికాదని, స్త్రీలు మానసికంగా చాలా శక్తివంతులు అని,స్త్రీల హక్కుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సరళా దేవి మాట్లాడుతూ విలువలతో కూడిన విద్య , పాజిటివ్ దృక్పోణంతో కూడిన సమానత్వం,నేడు అవసరం అని ఆమె అన్నారు. గృహ హింస చట్టం, కుటుంబంలో స్త్రీల పాత్ర, సాంకేతిక మాధ్యమ వినియోగం పట్ల అవగాహన, అప్రమత్తత తదితర అంశాల పై విద్యార్థులను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జే. హేమంత్, ఎ. సత్యనారాయణ, %xూాజ% కో ఆర్డినేటర్ డా. ఫక్రున్నీసా బేగం, శ్రీమతి సుజాత, నగరత్న, మెహర్ జహాన్,డా. మాదన్న సీనియర్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు మహిళా చట్టాలను,ఇతర విషయాలను ముఖ్య అతిథిని అడిగి తెలుసుకున్నారు.

# దొరికిన సెల్ ఫోన్ ను బాధితుడికి అప్పగింత

## .నిజాయతీని చాటుకున్న మక్బూల్ ను అభినందించిన .... కర్నూల్ డిఎస్పీ జె.బాబు ప్రసాద్.



కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 13 ( రిపబ్లిక్ న్యూస్) గురువారం కర్నూలు పాత బస్టాండ్, పెద్ద పడకన కు చెందిన మక్బూల్ మసీదుకి పోయి నమాజ్ చేసుకొని వస్తూ ఉంటే దారిలో ఒక మొబైల్ ఫోన్ దొరికింది. కర్నూలు , ఎర్రబురుజుకి చెందిన మహేశ్వర ఆచారి ఓల్డ్ ఆంధ్రబ్యాంకు దగ్గర తన పిల్లలతో బయటకు వెళ్ళినప్పుడు మొబైల్ పోగొట్టుకున్నాడు. బాధితుడు మహేశ్వర ఆచారి వివరాలను పోలీసులు తెలుసుకున్నారు. బాధితుడైన మహేశ్వ ఆచారిని కర్నూలు డిఎస్పీ కార్యాలయానికి పిలిపించి కర్నూల్ డిఎస్పీ జె.బాబు ప్రసాద్ గారి చేతుల మీదుగా మొబైల్ ఫోన్ ను అందజేశారు. నిజాయతీని చాటుకున్న మక్బూల్ ను కర్నూలు డిఎస్పీ జె.బాబు ప్రసాద్ అభినందించారు.

## హాకీ ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఆంధ్రప్రదేశ్ ఎంపికైన మహేష్ ను సన్మానించిన ప్రముఖ న్యాయవాది క్రీడాదాత జి శ్రీధర్ రెడ్డి, కర్నూలు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతి రావు



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్)**
స్థానిక కర్నూల్ డి ఎస్ ఏ అవుట్డోర్ స్టేడియం నందు సన్మాన కార్యక్రమంలో హాకీ ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఆంధ్ర ప్రదేశ్ జట్టు తరపున కొంగనపాడు సచివాలయం అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్ కురువ మహేష్ ఎంపికైన సందర్భంగా ప్రముఖ న్యాయవాది క్రీడా దాత జి. శ్రీధర్ రెడ్డి హర్షం వ్యక్తం చేసి ఘనంగా సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడ కాకినాడ డి.ఎస్.ఎ స్టేడియం నిర్వహిస్తున్న జాతీయస్థాయి హాకీ సివిల్ సర్వీసెస్ పోటీల్లో మన కర్నూలు జిల్లా వాసి ఎంపికైన సందర్భంగా కొంగనపాడు సచివాలయం అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్ మహేష్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫెన్సింగ్ శిక్షకుడు మహేశ్వర రావు కర్నూలు జిల్లా నిరుద్యోగ ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు కొండేపోగు చిన్న సుంకన్న శేషుపని తదితరులు పాల్గొన్నారు.

# టిబి నివారణకై ముందస్తు బీసీజీ వ్యాక్సిన్ ఆరోగ్య సిబ్బంది



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్):** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని కొలిమిగుండ్ల గ్రామం నందు మండల హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరి చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో టిబి నివారణకై ముందస్తుగా ఎంపీడీవో ఆఫీస్ సమీపంలోని లక్ష్మీ నగర్ కాలనీ నందు ఏఎన్ఎంలు ఎస్ .రోజమ్మ మరియు సి శంకరమ్మ డి. రామేశ్వరమ్మ కే ఉమామహేశ్వరి నిర్వహిస్తున్న టీబీ నివారణ కై బీసీజీ వ్యాక్సిన్ ఇంజక్షన్ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా హెచ్ఆర్పిసిఐ నేషనల్ చైర్మన్ ఆర్ కె.కంబగిరి స్వామి పాల్గొని బిసిజి వ్యాక్సిన్ వేయించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిబి వ్యాక్సిన్ వేయించుకోవడం వల్ల ప్రతి ఒక్కరూ అనారోగ్యానికి గురికాకుండా టీవీ వ్యాధి అనారోగ్యానికి గురికాకుండా ఉంటారని తెలిపారు కనుక ప్రతి ఇంటికి ప్రతి కాలనీకి వాడవాడకు వెళ్లి ఇంజక్షన్ వేస్తున్న ఆరోగ్య సిబ్బందిని చేస్తున్న సర్వీస్ పట్ల వారిని హెచ్ఆర్పిసిఐ సంస్థ తరపున అభినందించారు ఈ కార్యక్రమంలో పి. ఆశా వర్కర్ ప్రమీల ఎల్ బయమ్మ జి శోభ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలో చేరిన మాజీ మంత్రి ఆళ్ల నాని

**ఉండవల్లిలో చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన ఆళ్ల నాని**

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చంద్రబాబు**

**కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇతర నాయకులు**



**ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్):**
మాజీ మంత్రి ఆళ్ల నాని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఉండవల్లికి వెళ్లిన ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. చంద్రబాబునాయుడు ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, మంత్రి పార్థసారథి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, సుజయ్ కృష్ణ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# తీర్పులకు..భేటీలకు సంబంధం ఉండదు

### వ్యవస్థల ఆధారంగానే పనితీరు ఉంటుంది -తీర్పుల్లో రాజకీయ జోక్యాలపై మాజీ సిజెఐ ఖండన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్): సుప్రీంకోర్టు తీర్పుల విషయంలో రాజకీయ జోక్యం ఉంటుందన్న ఆరోపణలను మాజీ సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ తీవ్రంగా ఖండించారు. చట్ట ప్రకారమే రాజకీయ పార్టీల నేతలకు, కార్యకర్తలకు బెయిల్ ఇచ్చామని, గతేడాది 21,300 బెయిల్ పిటిషన్లు కొట్టేశామని గుర్తుచేశారు. మెజార్టీ వ్యక్తులకు అనుకూలంగా తీర్పులు ఉంటాయన్న ఆరోపణలను ఆయన ఖండించారు. గణపతి పూజ సందర్భంగా తమ ఇంటికి ప్రధాని మోదీ రావడంపై మాజీ సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ మరోసారి స్పందించారు. భారత న్యాయ వ్యవస్థపై ప్రజలకు అచంచలమైన విశ్వాసం ఉందని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ స్పష్టం చేశారు. బీబీసీ నిర్వహించే హార్డ్ టాక్ కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధి స్టీఫెన్ సకూర్ అడిగిన పలు ప్రశ్నలకు జస్టిస్ డీవై చంద్రచూడ్ తనదైన శైలిలో సమాధానమిచ్చారు. అందులో ఆర్టికల్ 370 రద్దు నుంచి ఆయన ఇంట గణేష్ చతుర్థి వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొనడం వరకు అడిగిన అన్ని ప్రశ్నలకు జస్టిస్ చంద్రచూడ్ చాలా హుందాగా సమాధానమిచ్చారు.ప్రధాని మీకు బాగా సన్నిహితమా అని ఓ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు ఆయన స్పష్టమైన సమాధానం ఇచ్చారు. తమ వ్యవస్థ పరిణతితో వ్యవహరిస్తుందని బదులిచ్చారు. రాజ్యాంగపరం గా ఉన్నత పదవుల్లో ఉన్న ఇద్దరు వ్యక్తుల మధ్య మర్యాదపూర్వక భేటీని అతిగా చూడొద్దని సలహా ఇచ్చారు.. కేసుల తీర్పునకు ఇలాంటి మర్యాదలకు మధ్య సంబంధం లేదని అర్థం చేసుకొనే పరిణతి మా వ్యవస్థలో ఉందని మాజీ సీజేఐ వెల్లడించారు. ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేసిన విషయాన్ని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా వచ్చిన తీర్పులను ఆయన ప్రస్తావించారు. ఆర్టికల్ 370 రద్దుకు అనుకూలంగా తీర్పు ఇవ్వడాన్ని సమర్థించుకున్నారు. రాజ్యాంగం అసలు ఉద్దేశానికి



అనుగుణంగా ఆ తీర్పు ఉందన్నారు. ఈసందర్భంగా కశ్మీర్ ఎన్నికల అంశాన్ని ఉదహరించారు. 'జమ్మూకశ్మీర్‌కు సెప్టెంబరు 30, 2024లోగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు డెడ్‌లైన్ విధించింది. ఇప్పుడు అక్కడ ప్రజాస్వామ్యయుతంగా ఎన్నుకొన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అధికార మార్పిడి కూడా శాంతియుతంగా జరిగిందని అంటూ సమాధానమిచ్చారు. ఇదిలాఉంటే, జస్టిస్ డీవై చంద్రచూడ్ సీజేఐగా ఉన్న సమయంలో ఆయన నివాసంలో నిర్వహించిన గణపతి పూజలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న విషయం తెలిసిందే. మహారాష్ట్ర సంప్రదాయ టోపీ ధరించి పూజలో పాల్గొన్న ఫొటోలను ప్రధాని సామాజిక మాధ్యమ ఖాతాలో అప్పట్లో పోస్ట్ చేయడంపై విపక్షాలు విమర్శలు గుప్పించాయి. దీనిపై గతంలో జస్టిస్ డీవై చంద్రచూడ్ మాట్లాడారు. ప్రధానమంత్రి రావడంలో తప్పులేదన్న ఆయన.. అది బహిరంగ భేటీయేనని, వ్యక్తిగత సమావేశం కాదన్నారు. అధికార విభజన అంటే న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థలు సమావేశం కావద్దని, చర్చించవద్దని అర్థం కాదన్నారు. భారత న్యాయవ్యవస్థ.. ఉన్నత వర్గాలు, హిందూ అగ్రవర్ణ పురుషుల ఆధిపత్యంలో ఉందా.. అని స్టీఫెన్ సకూర్ ప్రశ్నకు జస్టిస్ చంద్రచూడ్ ఏకీభవించలేదు. దేశ న్యాయ వ్యవస్థకు మూలాధారమైన జిల్లా న్యాయ వ్యవస్థను ఓ సారి పరిశీలిస్తే.. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో చేరే వారిలో 50 శాతానికి పైగా మహిళలు ఉన్నారన్నారు. అంతేకాదు.. దేశంలో 60 నుంచి 70 శాతం మేర.. మహిళలు చేరుతోన్నారని ఆయన వివరించారు. దేశంలో మహిళలకు సైతం న్యాయ విద్య చేరువైందని చెప్పారు. జిల్లా స్థాయి న్యాయ వ్యవస్థలో మహిళ సంఖ్య పెరుగుతోందన్నారు. అలాగే మహిళలు సైతంపైకి ఎదుగుతోన్నారని తెలిపారు. అదీకాక తన తండ్రి వైవీ చంద్రచూడ్.. తాను భారత ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నంత కాలం న్యాయస్థానంలో అడుగు పెట్ట వద్దని తనతో చెప్పే వారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. అందుకే తాను హార్వర్డ్ లా స్కూల్‌లో మూడు సంవత్సరాలు చదువుకొన్నానని తెలిపారు. అలా తన తండ్రి పదవీ విరమణ చేసిన అనంతరం తొలిసారిగా తాను కోర్టులో ప్రవేశించానని వివరించారు. దేశ న్యాయ వ్యవస్థను ఓ సారి పరిశీలిస్తే.. చాలా మంది న్యాయవాదులు, న్యాయమూర్తులు.. ఈ వృత్తిలోని తొలిసారి ప్రవేశించిన వారేరన్నారు. ప్రధాని మోదీ ప్రభుత్వ హయాంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌గా మీరేమైనా రాజకీయ ఒత్తిళ్లను ఎదుర్కోవలసి వచ్చిందా? అంటూ అధికార బీజేపీ తన సొంత రక్షణ కోసం కోర్టుపై మొగ్గు చూపిందంటూ న్యూయార్క్ టైమ్స్ సంపాదకీయాన్ని బీబీసీ ప్రతినిధి సకూర్ ప్రశ్నించగా.. డీవై చంద్రచూడ్ సమాధాన మిస్తూ.. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో.. భారత్‌లో ఏకపక్షంగా ఉంటాయనే అపోహను తొలగించాయని చెప్పారు. ఆ క్రమంలో దేశంలోని రాష్ట్రాలను పరిశీలిస్తే.. చాలా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు ఉన్నాయన్నారు. అవి ఈ ఎన్నికల్లో ప్రభావం చూపాయి. అవి రాష్ట్రాలను సైతం పాలిస్తున్నాయని సోదాహరణగా వివరించారు. పరువు నష్టం కేసులో లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి శిక్ష విధించడంపై ప్రశ్నించగా.. సుప్రీంకోర్టు తీర్పును ఆ తర్వాత పాజ్ చేసిందని తెలిపారు.

# ఒంగోలు గిత్తకు 41 కోట్లు...

### సిఎం చంద్రబాబు హర్షం

అమరావతి,ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్): ప్రపంచ వేదికపై ఒంగోలు గిత్త తన సత్తా చాటిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒంగోలు గిత్త రూ.41కోట్లు పలకడం శుభపరిణామమన్నారు. రాష్ట్ర పశుసంవర్ధక వారసత్వం ప్రపంచానికి చాటిందని పేర్కొన్నారు. ఒంగోలు గిత్తలు ఉన్నత



జన్యువులు, బలానికి ప్రసిద్ధి చెందాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ జాతిని పరిరక్షిస్తూ పాడి రైతులను ఆదుకోవడానికి కృషి చేస్తోందని వెల్లడించారు. ఇది తెలుగువారికి గర్వకారణమని సిఎం అన్నారు. ఈ జాతి పరిరోణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మిలమిల మెరిసే తెల్లటి శరీరం.. చలి, వేడిని తట్టుకునే శరీరతత్వం.. చూపరులను ఆకట్టుకునే మూపురం.. రంకెల్లో రాజసం.. ఒంగోలు జాతి పశువుల పేరెత్తగానే జంతు ప్రేమికుల కళ్లెదుట కదలాడే దృశ్యాలివి. అటువంటి వాటికి పుట్టినిల్లు ప్రకాశం జిల్లా. బ్రెజిల్‌లో ఇటీవల నిర్వహించిన వేలంలో ఒంగోలు జాతి గిత్త ఏకంగా రూ.41 కోట్ల ధర పలికింది.

# స్మార్ట్‌మీటర్లపై వివరణ ఇవ్వండి

### ఎస్పీడీసీఎల్ ఎండీకి మంత్రి గొట్టిపాటి ఆదేశాలు

అమరావతి,ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్): నిబంధనలకు విరుద్ధంగా స్మార్ట్ మీటర్ల పరికరాల బిల్లులు చెల్లింపుపై ఎస్పీడీసీఎల్ ఎండీ సంతోష్‌రావును విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరణ కోరారు. మీడియాలో వరుస కథనాలపై ముఖ్యమంత్రికి ఉన్న అసంతృప్తిని ఎండీకి వివరించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా కాకుండా, ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో మంత్రిని ఎస్పీడీసీఎల్ ఎండీ కలిశారు. గ్రామాల్లో విద్యుత్ ప్రమాదాలు తగ్గాలని మంత్రి ఆదేశించారు. వేసవిలో విద్యుత్ కోతలు ఉండరాదన్నారు. కూటమి ప్రభుత్వం హామీ మేరకు రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ అందాలని ఆదేశించారు.



# రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలు

### ప్రభుత్వ వైఫల్యాలపై మండలిలో ప్రశ్నిస్తా : బొత్స సత్యనారాయణ

అమరావతిఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్) :రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలు చేస్తుందని, ఎప్పుడు అక్రమ కేసులు పెడదామా అని ఎదురుచూస్తుందని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శించారు. వైఎస్సార్‌సీపీ నేత వల్లభనేని వంశీపై మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ స్పందించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ.. వల్లభనేని వంశీ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేసు వెనక్కు తీసుకుంటే



మళ్ళీ అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. కక్ష పూరిత రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదని.. ఇలాంటివి రాజకీయాలలో సరికాదని పేర్కొన్నారు. ఋషికొండ భవనాలు ప్రభుత్వ కట్టడాలు...నిర్మాణాలలో అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయితే చర్యలు తీసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను మండలిలో ప్రశ్నిస్తామని.. శాసనసభ విషయంలో పార్టీ వైఖరిని తమ వాళ్ళను అడిగి చెప్తానని.. తనకు తెలియని విషయాన్ని తెలుసుకొని చెప్తానని అనడంలో తప్పు లేదు కదా అని బొత్స అన్నారు. రాష్ట్రంలో నిత్యావసర వస్తువులు ధరలు పెరిగిపోతున్నాయని, పండగ కూడా బాగా చేసు కోలేకపోయారని బొత్స సత్యనారాయణ అన్నారు. ఇంకా వేసవి రాకుండానే పవర్ కట్స్ విధిస్తున్నారని, వైసీపీ హయంలో స్కూల్స్ మూసేసారని దుష్ప్రచారం చేశారని అన్నారు. ఇప్పుడు ఫైల్స్ క్లియరింగ్ ఎందుకు ఆలస్యం అవుతుందని స్వయంగా సీఎం చంద్రబాబు చెప్పారు కదా అని బొత్స ప్రశ్నించారు. ఇప్పటికీ ఒక సిలెండర్ మాత్రమే ఇచ్చారని...తల్లి కి వందనం ఇస్తామని అంటున్నారని.. రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవడం లేదని, నిరుద్యోగ భృతి ఏమైందని నిలదీశారు. గత 5 ఏళ్లలో జరిగిన దాని కంటే..ఈ 9 నెలల్లో ఎక్కువ జరిగాయని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం తప్ప,.. చేతల ప్రభుత్వం కాదని విమర్శించారు. మండలిలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తామన్నారు. గత టీడీపీ, వైసీపీ హయంలో భూకుంభకోణంపై వేసిన సిట్ నివేదికను బయట పెట్టాలని డిమాండ్ చేశారు.

# మోహన్ బాబుకు భారీ ఊరటనిచ్చిన సుప్రీంకోర్టు

### జర్నలిస్టుపై దాడి ఘటనలో మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు

### ముందస్తు బెయిల్ నిరాకరించిన తెలంగాణ హైకోర్టు

### ముందస్తు బెయిల్ ఇచ్చిన సుప్రీంకోర్టు

ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్):ప్రముఖ సినీ నటుడు మోహన్ బాబుకు సుప్రీంకోర్టులో పెద్ద ఊరట లభించింది. జర్నలిస్టుపై దాడికి సంబంధించి ఆయనపై హత్యాయత్నం కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆయన ముందస్తు బెయిల్ కోరుతూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఆయనకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. దీంతో, ఆయన హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. మోహన్ బాబు పిటిషన్ ను విచారించిన సుప్రీంకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. హైదరాబాద్ జల్ పల్లిలోని నివాసం వద్ద 2024 డిసెంబర్ 10న జర్నలిస్టుపై మోహన్ బాబు మైక్ తో దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి మోహన్ బాబుపై పహాడిషరీఫ్ పోలీసులకు బాధిత జర్నలిస్టు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ఆధారంగా మోహన్ బాబుపై పోలీసులు కేసు నమోదు చేశారు.కేసు విచారణ సందర్భంగా కావాలని తాను జర్నలిస్టుపై దాడి చేయలేదని సుప్రీంకోర్టుకు మోహన్ బాబు తెలిపారు. కుటుంబ గొడవల నేపథ్యంలో ఒకరిపై మరొకరు ఫిర్యాదులు చేసుకున్నామని చెప్పారు. బాధిత జర్నలిస్టుకు నష్టపరిహారం ఇచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని తెలిపారు.మోహన్ బాబు కుటుంబంలో కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. మోహన్ బాబు, ఆయన చిన్న కుమారుడు మంచు మనోజ్ ఒకరిపై మరొకరు ఫిర్యాదులు చేశారు. సంక్రాంతి సందర్భంగా తిరుపతిలోని మోహన్ బాబు యూనివర్శిటీ వద్ద కూడా హై డ్రామా నడిచింది. ఇరు పక్షాల బౌన్సర్లు కొట్టుకున్నారు. చివరకు పోలీసుల అనుమతితో క్యాంపస్ లోపల ఉన్న తన తాత, నానమ్మల సమాధులను మనోజ్ దర్శించుకుని బయటకు వచ్చారు.

# ఉచిత పథకాలపై కనువిప్పు కలిగేనా ?

ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్):
ఉచిత పథకాలతో ప్రజలు సోమరులుగా మారి, పనిచేయడానికి ముందుకు రారని సుప్రీంకోర్టు చేసిన హెచ్చరిక, ప్రజలకు ముఖ్యంగా రాజకీయ నాయకులకు కనువిప్పు కావాలి. ప్రభుత్వం ద్వారా అన్నీ ఉచితంగా పొందాలనే మనస్తత్వం కారణంగా దేశంలో అభివృద్ధి కుంటుపడిపోతోంది. ఉచిత పథకాలతో ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయి. లక్షల కోట్లు అప్పులు చేసి, వడ్డీలు కట్టలేక, జీతాలు చెల్లించలేక, కనీసం ఓ రోడ్డు కూడా సక్రమంగా వేయలేక చతికిల పడుతున్నాయి. దీనికితోడు ప్రభుత్వాలు కూడా దుబారా తగ్గించుకోవాలి. ఈ విషయంలో జాతీయస్థాయి చర్చ సాగాలి. ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హామీలు గుప్పిస్తున్నారు. దీనిపై సుప్రీం ధర్మాసనం గట్టిగానే హెచ్చరించింది. ఇది పాటిస్తారా లేదా అన్నది చూడాలి. అయితే ఇలా ఎంతకాలం ఇస్తారన్నది ప్రజలు కూడా ఆలోచన చేయాలి. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ , ఉచితంగా బస్సు ప్రయాణం.. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక రకాలుగా ప్రజలు తమను తాము రాజకీయ నాయకులకు ఓట్లుగా అమ్ముకోబడుతున్నారు. ఇది ప్రజలకు మంచిది కాదు. రాజకీయ నాయకులు ఉచిత పథకాలను నిలదీయగలగాలి. రాజ్యాంగ పరంగా ఇలాంటి వాటిపైనా ఆంక్షలు ఉండాలి. ఎన్నికల సంఘం కూడా దీనిపై దృష్టి సారించాలి. సుప్రీం తీర్పు నేపథ్యంలో ఉచిత పథకాల పందేరాన్ని ఆపాలి. సంక్షేమం పేరుతో ప్రజలను చేష్టలుడిగేలా చేయడం సరికాదు. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవాలి. ప్రజలకు స్వీట్ల మాదిరి ఉచితాలను పంచిపెడుతూ పోతే ఆధునిక భారత దేశం అంధకార యుగంలోకి జారిపోతుందని గతంలో ఓమారు ప్రధాని మోడీ సెలవిచ్చారు. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్‌ప్రెస్ వేలు, విమానాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించలేం అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2022 జూలై 16న యూపీలో బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ వేను ప్రారంభిస్తూ హెచ్చరించారు. ఆనాడు దీనిని అనేకులు విమర్శించారు. మోడీకి సంక్షేమం పట్ల శ్రద్ధ లేదన్నారు. అయితే మోడీ ఇలా చెప్పినప్పుడు పాటించివుంటే బాగుండేది. కానీ ఆ తర్వాత ఏడాదే మధ్యప్రదేశ్‌లో లాడ్లీ బెహనా పథకం క్రింద మహిళలకు నెలకు రూ.1250 చొప్పున చెల్లిస్తామని, క్రమంగా దాన్ని రూ. 3వేల వరకు పెంచుతామని బీజేపీ ప్రకటించింది. మొన్న మహారాష్ట్రలో కూడా ఇదేవిధంగా ఇలాంటి పథకాన్నే ప్రకటించారు. మధ్యప్రదేశ్‌లోనే కాదు, ఆ తర్వాత ప్రతి రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఉచితాల మీద ఉచితాలను ప్రకటిస్తూ ఎన్నికల్లో ప్రయోజనం పొందింది. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కనీవినీ ఎరుగని స్థాయిలో ఉచితాల హామీలను




ప్రకటించింది. దీన్నిబట్టి చూస్తే మోడీయేనా ఉచితాలను వ్యతిరేకించింది అని ఆశ్చర్యం కలుగక మానదు. ఉచిత పథకాలు వద్దనుకున్నప్పుడు అందుకు కార్యాచరణ చేయాలి. ప్రజలను ఉచిత ఊబిలో పడకుండా చేయాలి. అభివృద్ధితో వారిని ముందుకు తీసుకుని వెళ్లాలి. ఉచిత పథకాల సంస్కృతి కారణంగా దేశ, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఖజానాపై విపరీతంగా భారం పడుతుందని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇది తెలిసినా ఏ రాజకీయ పార్టీ కూడా ఉచితాలను ప్రకటించేందుకు వెనుకాడడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 43 ఏళ్ల క్రితం ప్రారంభం అయిన కిలో రెండు రూపాయాల బియ్యం పథకాన్ని ఇప్పుడు కిలో రూపాయికే ఇవ్వడం వెనక సామాజిక ఉద్ధరణ, పేదరిక నిర్మూలనకన్నా ఓట్ల బేరమే దాగివుంది. కిలో బియ్యం పథకం పెద్ద మాఫియాగా మారినా విజినరీ చంద్రబాబు చర్యలు తీసుకోవడం లేదు. ఉచితాలను సమర్థంగా అమలు చేస్తే అధికారంలోకి తప్పకుండా రాగలం అన్న నమ్మకంతో ఆమ్ ఆద్మీ పార్టీ రాజకీయ మొదలు పెట్టింది. మంచినీరు, విద్యుత్, ఆరోగ్యం, విద్య, మహిళలకు బస్సు ప్రయాణం, వృద్ధులకు తీర్థ యాత్ర.. ఇలా ప్రతి రంగంలోనూ ఉచితాలను ప్రవేశపెట్టి అమలు చేయడం ద్వారా 2013 నుంచి ఇప్పటి వరకూ ఆప్‌కు ఎన్నికల్లో తిరుగులేకుండా పోయింది. అంతకు మించి బిజెపి హామీలు ఇవ్వడంతో ఇప్పుడు ఢిల్లీలో కొట్టుకు పోయింది. ఎపిలో జగన్ సర్కార్ అన్నీ ఉచితాలే ప్రకటించింది. ప్రతిరోజూ ఏదో రూపంలో బటన్ నొక్కడమే పనిగా పెట్టుకున్నారు. అయినా ప్రజా తీర్పులో కొట్టుకు పోయారు. అయనేమీ నష్టపోలేదు. ఎపిని 7 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు. తెలంగాణలో కెసిఆర్ కూడా దాదాపు ఇలాగే పథకాలు ప్రకటించి తనకు తిరుగులేదని నిరూపించుకున్నారు. ఆయనా కొట్టుకుపోయారు. ఇప్పుడు కాంగ్రెస్ కూడా ఉచిత బస్సు మొదలు అనేక పథకాలను కొనసాగి స్తోంది. ఆదాయం వడ్డీలకే సరిపోవడం లేదని రేవంత్ ప్రభుత్వం వాపోతోంది. అయినా సమీక్షించుకునే ధైర్యం చేయడం లేదు. నగదు బదిలీల వల్ల ప్రజల వినియోగ సామర్థ్యం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఎంతో కొంత తోడ్పడుతుందనే వాదన ఒకటి ఉన్నది. అయిత నిరుత్పాదక వ్యయం వల్ల జరిగే నష్టాలు అన్నీ ఇన్నీ కావు. ప్రజలకు చేతినిండా పని కల్పించలేని ప్రభుత్వాల అసమర్థత వల్ల ఆర్థిక వ్యవస్థకు ఎంత మేరకు నష్టం జరుగుతుందో, దాని వల్ల సమాజంలో జరిగే నష్టాలు ఎన్నో కూడా ఊహించవచ్చు. కొందరికి లభించే ఉచితాల కోసం జిఎస్టీ లాంటి పన్నుల రూపంలో మరికొందరు చెల్లించాల్సి వస్తుంది. వేలకోట్లు బ్యాంకులకు అప్పులు బాకీపడిన, విదేశాలకు పరారైన, కోట్ల రూపాయలు పన్నులు ఎగ్గొట్టిన, రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చిన సంపన్నులు మాత్రం ఈ ఉచితాలను భరించడం లేదన్నది మాత్రం వాస్తవం. ఉచిత పథకాలతో ప్రజల్లో కష్టపడే తత్వం పోతోందని, వారు పనులకు దూరంగా ఉంటున్నారని, రాజకీయ పార్టీల ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించే పద్ధతి మంచి కాదని వ్యాఖ్యానించింది. ఉచిత పథకాలు మంచివి కావు. దురదృష్ట వశాత్తూ.. వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలే తప్ప సోమరులను కాదన్న రీతిలో వ్యాఖ్యానించింది. ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైనది కాదని జస్టిస్ బీఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా అయినా ప్రధాని మోడీ ఉచిత పథకాలకు అడ్డుకట్ట వేసేలా ముందుకు రావాలి. ఎక్కడో ఒకచోట్ దీనికి ముగింపు పలికితే మంచిది.



# ప్రభాస్‌తో కలిసి నా 544వ ప్రాజెక్ట్ చేయడం ఆనందంగా ఉంది -అనుపమ్‌ఖేర్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో బాలీవుడ్ సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ భాగమయ్యారు. ఆయన నటిస్తున్న 544వ చిత్రమిది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందంతోపాటు అనుపమ్‌ఖేర్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. "ఇండియన్ చిత్ర పరిశ్రమకు బాహుబలిగా పేరుపొందిన ప్రభాస్ కలిసి నా 544వ ప్రాజెక్ట్ చేయడం ఎంతో సంతోషంగా ఉంది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై టాలెంటెడ్ హను రాఘవపూడి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అద్భుతమైన కథ.. జీవితంలో ఇంతకంటే ఇంకేం కావాలి ఫ్రెండ్స్ జయహో" అని ట్వీట్ చేశారు. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతుంది. దీనికి 'ఫౌజీ' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. "మీరు ఇంతవరకూ చూడని కథను చూపిస్తున్నాం. ప్రభాస్ ఉన్నారు కాబట్టి ఎన్ని అంచనాలను అయినా అది అందుకుంటుంది. ఇప్పటివరకు ఎప్పుడూ చూడని ప్రపంచంలోకి తీసుకువెళ్తుంది. 'సీతారామం' తర్వాత దీనిని రాయడానికే సుమారు ఏడాదికి పైగా సమయం పట్టింది. ప్రేక్షకులు తప్పకుండా సర్‌ప్రైజ్ ఫీలవుతారు" అని దర్శకుడు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఇందులో ప్రభాస్‌కు జోడీగా ఇమాన్వీ

# అతడు నన్ను ఎంతో వేధించాడు : ఐశ్వర్య రాజేష్



దక్షిణాది చిత్రపరిశ్రమలో కథానాయికగా మంచి గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ ఐశ్వర్య రాజేష్. అచ్చ తెలుగు అమ్మాయి అయినప్పటికీ కోలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ డమ్ సంపాదించుకున్న ముద్దుగుమ్మ. ఇప్పుడు సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో తెలుగులో భారీ విజయాన్ని అందుకుంది. డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో విక్టరీ వెంకటేశ్ హీరోగా నటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఐశ్వర్య తన సినీ కెరీర్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. తన తల్లి నుంచి తాను ఎంతో స్ఫూర్తి పొందానని తెలిపింది. చిన్నతనంలోనే తన తండ్రి చనిపోయారని.. దీంతో అమ్మ ఒక్కరే ఎంతో కష్టపడి తమను పెంచిందని.. ఈ ప్రయాణంలో ఆమె మానసికంగా ఎన్నో ఇబ్బందులు పడిందని తెలిపింది. చిన్న వయసులోనే పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేశానని.. ఆ తర్వాత సినీరంగంలోకి అడుగుపెట్టినట్లు చెప్పుకొచ్చింది. రిలేషన్ షిప్ గురించి మాట్లాడుతూ.. లవ్ కంటే కూడా బ్రేకప్ అయినప్పుడు వచ్చే బాధ అంటే భయం. ప్రేమించే సమయం కంటే అది మిగిల్చిన బాధ నుంచి బయటకు రావడానికే ఎక్కువ సమయం తీసుకుంటాను. గతంలోనూ నేను రిలేషన్ లో ఉన్నానని తెలిపింది. సినిమాల్లోకి వచ్చిన కొత్తలో ఓ వ్యక్తిని ప్రేమించానని.. అతడు తనను ఎంతో వేధించాడని.. అంతకంటే ముందు కూడా అలాంటి ప్రేమనే చూశానని.. రిలేషన్ షిప్ లో ఎందుకు ఇలా జరుగుతుందని భయపడ్డానని.. ప్రస్తుతానికి ఎంతో సంతోషంగా ఉన్నట్లు చెప్పుకొచ్చింది.

# బ్యాగ్రౌండ్ లేకున్నా... తనదైన శైలిలో సినిమాలు...



సోషల్ మీడియాలో సినీతారల చిన్ననాటి ఫోటోస్ తెగ వైరలవుతున్న సంగతి తెలిసిందే. తాజాగా మరో హీరోయిన్ చైల్డ్ హుడ్ పిక్ నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. పైన ఫోటోలో తన తండ్రితో కలిసి ఉన్న చిన్నారి ఎవరో తెలుసా.. ? తెలుగు సినీ పరిశ్రమలో నటిగా తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఎలాంటి ఫిల్మ్ బ్యాగ్రౌండ్ లేకుండానే సినిమాల్లోకి అడుగుపెట్టి సహజ నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. తెలుగుతోపాటు తమిళంలోనూ వరుస ఆఫర్స్ అందుకుంది. ఇప్పటివరకు ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించింది. ఇటీవలే భారీ బడ్జెట్ పాన్ ఇండియా సినిమాలోనూ కీలకపాత్ర పోషించింది. ఎలాంటి పాత్రలోనైనా అవలీలగా జీవించే అందమైన హీరోయిన్. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా..? తనే హీరోయిన్ అంజలి. ఏపీకి చెందిన ఈ అమ్మాయి.. జీవా నటించిన దేర్ సినిమాతో తెరంగేట్రం చేసింది. తర్వాత 2006లో ఫోటో సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. అయితే ఈ రెండు సినిమాలు అంజలికి అంతగా గుర్తింపు తీసుకురాలేదు. కానీ తమిళంలో సూపర్ హిట్ అయిన షాపింగ్ మాల్ సినిమాతో ఈ అమ్మడు క్రేజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఆ చిత్రాన్ని తెలుగులో డబ్ చేయగా.. అదే స్థాయిలో రెస్పాన్స్ వచ్చింది. డైరెక్టర్ మురుగదాస్ తెరకెక్కించిన జర్నీ సినిమాతో మరోసారి అడియన్స్ ముందుకు వచ్చింది. ఈ రెండు సినిమాలు అంజలి కెరీర్ మలుపు తిప్పాయి. 2013లో వచ్చిన సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో సీత పాత్రలో కనిపించింది. అంజలి.. అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది. ఆ తర్వాత అనేక చిత్రాల్లో నటించింది. గ్లామర్ షోలు కాకుండా నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాలను ఎంపిక చేసుకుంటూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. అలాగే లేడీ ఓరియెంటెడ్ చిత్రాల్లోనూ నటించి మెప్పించిన అంజలి.. ఇటీవలే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్ మూవీలో కీలకపాత్ర పోషించింది. డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కియారా అద్వానీ కథానాయికగా నటించిన సంగతి తెలిసిందే.

# క్షమాపణలు చెప్పిన 'థర్టీ ఇయర్ ఇండస్ట్రీ' పృథ్వీ



'లైలా' సినిమా ప్రీ-రిలీజ్ వేడుకలో తాను చేసిన వ్యాఖ్యల పట్ల సినీ కమెడియన్ పృథ్వీ క్షమాపణలు చెప్పారు. ఈ సినిమా వేడుకలో తాను చేసిన వ్యాఖ్యల ద్వారా ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే క్షమించాలని కోరారు. ఈ మేరకు ఆయన ఓ వీడియోను విడుదల చేశారు. తనకు ఎవరి పైనా కక్ష, ద్వేషం లేదని ఆయన స్పష్టం చేశారు.తన వల్ల సినిమాకు నష్టం వాటిల్లకూడదనే ఉద్దేశంతోనే క్షమాపణలు చెబుతున్నానని పేర్కొన్నారు. 'బాయ్‌కాట్' లైలా అని కాకుండా 'వెల్‌కం' లైలా అని ఆహ్వానించాలని విజ్ఞప్తి చేశారు. ఫలక్‌నుమాదాస్ కంటే 'లైలా' సినిమా గొప్ప విజయం సాధించాలని ఆకాంక్షించారు.విశ్వక్ సేన్ కథానాయకుడిగా, రామ్ నారాయణ దర్శకత్వంలో, షైన్ స్క్రీన్స్ బ్యానర్ మీద సాహు గారపాటి ఈ సినిమాను నిర్మించారు. ఫిబ్రవరి 14న ఈ చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సినిమా ప్రీ-రిలీజ్ వేడుకలో పృథ్వీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారానికి దారితీశాయి.ఈ సినిమాలో తాను మేకల సత్తి అనే పాత్రను పోషించానని, సినిమా ప్రారంభంలో 150 వరకు మేకలు ఉండేవని, సినిమా పూర్తయ్యేసరికి 11 మేకలు మాత్రమే మిగిలాయని, ఇది కేవలం యాదృచ్ఛికంగా జరిగిందో లేదో తెలియదని ఆయన అన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలపై వైసీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీని ఉద్దేశించే ఆ వ్యాఖ్యలు చేసి ఉంటారని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఈ సినిమాను బహిష్కరించాలంటూ వైసీపీ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టింది. ఈ పరిణామాల నేపథ్యంలో పృథ్వీ క్షమాపణలు చెప్పారు.

# అనారోగ్యం వల్ల ఒక్కోసారి వైవాహిక జీవితంలో భారీ మూల్యం

## విడాకులపై సమంత కామెంట్



అక్కినేని నాగచైతన్య, సమంత 2017లో ప్రేమించి పెళ్ళి చేసుకున్న ఈ జంట... 2021లో విడాకులు తీసుకుంది. అయితే... విడాకులకు కారణాలు వీరిద్దరూ వేర్వేరుగా చెప్పడమే కొన్ని సార్లు చర్చనీయాంశం అవుతోంది. ఆ మధ్య ఓ పాడ్ కాస్ట్ లో నాగచైతన్య 'తాను సమంత పరస్పర అంగీకారంతోనే విడాకులు తీసుకున్నామ'ని చెప్పాడు. మాకున్న వ్యక్తిగత కారణాలతో ఎవరి మార్గంలో వారు ప్రయాణం చేయాలని అనుకున్నాం. అందుకే విడాకులు తీసుకున్నాం' అని స్పష్టం చేశాడు. తాజాగా సమంత మాత్రం విడాకులు విషయంలో వేరే వర్షన్ ను చెప్పింది. ప్రతి మనిషి మానసికంగానే కాకుండా శారీరకంగానూ ఎంతో ఆరోగ్యంగా ఉండాలి. అలా లేని పక్షంలో దాని ప్రభావం వైవాహిక జీవితం మీద పడుతుందని తెలిపింది. జీవిత భాగస్వామి ఎంత విశాల హృదయుడైనా... ఎంత మనసున్నవాడైనా... ఒక్కోసారి పార్టనర్ అనారోగ్యం కారణంగా వారి మధ్య గ్యాప్ ఏర్పడుతుందని ఇన్ డైరెక్ట్ గా చెప్పింది. లైఫ్ పార్టనర్ పట్ల మనకు ఉన్న ప్రేమను వ్యక్తం చేయడంలో ఒక్కోసారి అనారోగ్యం అడ్డుపడుతూ ఉంటుందని, దాంతో భారీ మూల్యం చెల్లించాల్సి రావొచ్చని నర్మగర్భంగా సెలవిచ్చింది. మొత్తం మీద తన అనారోగ్యమే విడాకులకు పరోక్షకారణమని చెప్పకనే సమంత చెప్పేసింది. ఇదిలా ఉంటే ఇటీవల శోభితా ధూళిపాలను వివాహం చేసుకున్న నాగచైతన్య 'తండేల్' విజయంతో ముందుకు సాగిపోతున్నాడు. అలానే... సమంత విడాకుల అనంతరం వెబ్ సీరిస్ మీద దృష్టి పెట్టి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుని నటిగా కొనసాగుతోంది. ప్రస్తుతం నిర్మాతగానూ తన సత్తాను చాటాలని తహతహలాడుతోంది.

# వాలంటైన్స్ డే స్పెషల్.. థియేటర్లలోకి 'ఆరెంజ్' మూవీ




వాలంటైన్స్ డే స్పెషల్ గా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటించిన రొమాంటిక్ సినిమా 'ఆరెంజ్' రీ రిలీజ్‌కు రెడీ అయింది. రేపు ప్రేమికుల రోజు సందర్భంగా ఈ మూవీ థియేటర్లలో సందడి చేయబోతోంది. 'బొమ్మరిల్లు' భాస్కర్ దర్శకత్వంలో రామ్ చరణ్, జెనీలియా హీరోహీరోయిన్లుగా 'ఆరెంజ్' సినిమా తెరకెక్కింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. కానీ ఈ సినిమా అప్పటి యూత్, మెగా ఫ్యాన్స్‌కి ప్రత్యేకమనే చెప్పాలి. అసలు ప్రేమ ఎంతకాలం ఉంటుందనే నిజాన్ని 'ఆరెంజ్'తో తెలియజేశాడు దర్శకుడు. 2010 నవంబర్ 26న విడుదలైన ఈ సినిమా బాక్సాఫీసు వద్ద ఆశించిన విజయం సాధించలేదు. అయితే ఆ తర్వాత కల్ట్ క్లాసిక్ స్టేటస్ అందుకుంది. ఇందులో లవర్ బాయ్ గా చరణ్ నటనకు మంచి మార్కులు పడ్డాయి. జీవితాంతం ప్రేమ అనేది అబద్ధం, కొంతకాలం మాత్రమే ప్రేమ బాగుంటుందనే సరికొత్త కాన్సెప్ట్ తో దర్శకుడు భాస్కర్ చిత్రాన్ని తెరకెక్కించాడు.ప్రేమ ఎప్పుడు ఒకేలా ఉండదు అనే నిజాన్ని ఈ సినిమా ద్వారా చూపించే ప్రయత్నం చేశాడు డైరెక్టర్. ముఖ్యంగా పాటలతో సంగీత ప్రియులను అలరించిన 'ఆరెంజ్' మూవీ వాలంటైన్స్ డే సందర్భంగా మరోసారి ప్రేక్షకుల ముందుకు వస్తోంది. 2023లో ఈ సినిమా రీ రిలీజ్ అవ్వగా దీనికి మంచి స్పందన వచ్చింది. మరి ఇప్పుడు ఎలాంటి రెస్పాన్స్ వస్తుందో చూడాలి. ఇప్పటికే మేకర్స్ రీ రిలీజ్ ట్రైలర్ ను కూడా విడుదల చేశారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల తో పాటు అవసరం లో ఉన్న పేదలకు రుణాలు మంజూరు చేయండి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్)** వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల తో పాటు అవసరం లో ఉన్న పేదలకు రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా బ్యాంకర్ల కు సూచించారు.

గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బ్యాంకర్లకు సంబంధించిన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (%ణజజ%) సమావేశం లో జిల్లా కలెక్టర్ వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రుణాల మంజూరు గురించి బ్యాంకర్లతో సమీక్షించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారికి త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు.. అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కు సంబంధించి 24 శాతం మాత్రమే రుణాలు మంజూరు చేశారని, ఇంకా 60 కోట్లు రుణాలు ఇచ్చే అవకాశం ఉందని, మంజూరు చేయాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు.. అదే విధంగా అగ్రికల్చర్ టర్మ్ లోన్లు కూడా 69 శాతం మంజూరు చేశారని, నిర్దేశించిన లక్ష్యం మేరకు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కు సంబంధించి గ్రామాల్లో వ్యవసాయ పరికరాలు అవసరమైన రైతులను గుర్తించాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు..అలాగే రెన్యూవబుల్ ఎనర్జీ కి సంబంధించి కూడా 15 శాతం మాత్రమే రుణాలు ఇచ్చారని, రుణాలు మంజూరు చేసి రెన్యూవబుల్ ఎనర్జీని ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.. ఎంఎస్ఎంఈ లకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, కరూర్ వైశ్యా బ్యాంక్, ధనలక్ష్మి బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బ్యాంక్ లు నిర్దేశించిన లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉన్నాయని, లక్ష్యం మేరకు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు..కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయడం లో వెనుక బడి ఉన్నారని, లోన్ లు ఇప్పించలేనపుడు కార్డులు ఇచ్చి ఉపయోగం ఉండదని కలెక్టర్ వ్యాఖ్యానించారు.. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఈ అంశంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రుణాలు మంజూరు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు..ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ కార్యక్రమానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలన్నారు.. ఇందుకు సంబంధించి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, ఎస్ బి ఐ బ్యాంక్ లో ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, ఈ నెలాఖరు లోపు అన్నింటికీ రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బ్యాంకర్లను






ఆదేశించారు. పిఎమ్ విశ్వకర్మ యోజన కు సంబంధించిన దరఖాస్తులను కూడా త్వరితగతిన డిస్పోజ్ చేయాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు..నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకానికి సంబంధించి కొల్లేటరల్ షూరిటీ కారణంగా బ్యాంకర్లు రుణాల మంజూరుకు ముందుకు రావడం లేదని, ఈ అంశంపై రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చించాలని కలెక్టర్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ లను ఆదేశించారు..ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ స్కీమ్, ప్రధానమంత్రి ముద్ర యోజన కు సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించి రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు.. ఎడ్యుకేషన్ లోన్ లు ఇచ్చి పేద విద్యార్థులను ప్రోత్సహించాలని, లక్ష్యాలను నిర్దేశించుకొని ఎడ్యుకేషన్ లోన్ లు ఇవ్వడంలో పురోగతి తీసుకొని రావాలన్నారు.. స్టాండ్ అప్ ఇండియా కి సంబంధించి ప్రజల్లో మరింత అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. ఎస్ హెచ్ జి లోన్ లు ఇవ్వడంలో కూడా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు త్వరితగతిన రుణాలు ఇవ్వాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు..రుణాలకు సంబంధించి వాయిదా మొత్తాలు సకాలంలో తిరిగి చెల్లించేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..అవసరంలో ఉన్న పేదలకు రుణాలు మంజూరు చేసి మానవత్వాన్ని చూపించాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు..చిన్న చిన్న మొత్తాల కొరకు ఆత్మహత్యలు చేసుకున్న వార్తలు నిత్యం వార్తల్లో చూస్తుంటామని, నిజంగా అవసరం ఉన్న వారు లోన్ కొరకు బ్యాంక్ ల వద్దకు వస్తే, అటువంటి వారికి లోన్ లు ఇచ్చి ఆదుకోవాలని కలెక్టర్ సూచించారు.. సమావేశంలో కెనరా బ్యాంక్ రీజినల్ మేనేజర్ సుశాంత్ కుమార్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ బ్యాంక్ ఆఫీసర్ అభిషేక్, నాబార్డ్ డిడిఎమ్ సుబ్బారెడ్డి, ఎల్ డి ఎమ్ రామచంద్ర రావు, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, దళిత ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కోఆర్డినేటర్ దిలీప్ ,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# ఆయిల్ ఫామ్ సాగు రైతులకు డ్రిప్ సౌకర్యం కల్పించండి

## నిర్దేశించిన పండ్ల తోటల విస్తరణ లక్ష్యాన్ని చేరుకోండి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 13, రిపబ్లిక్ న్యూస్ –** జిల్లాలో 400 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగు చేసుకుంటున్న రైతులను ప్రోత్సహిస్తూ డ్రిప్ సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత కంపెనీల ప్రతినిధులు, అధికారులను సూచించారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఆయిల్ ఫామ్ సాగు, పండ్ల తోటలు విస్తరణ, డ్రిప్ సౌకర్యం తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, ఏపీఎంఐపీ పిడి సత్యనారాయణ, హార్టికల్చర్ అధికారులు, తుమ్మల, పతాంజలి, నవభారత్, తదితర కంపెనీల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో 400 హెక్టార్ల ఆయిల్ ఫామ్ సాగుకు గాను 362 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగు అయిందని నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేస్తూ ఆయిల్ ఫామ్ సాగు రైతులను ప్రోత్సహించాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ముందస్తుగా ఒప్పందం కుదుర్చుకున్న తుమ్మల, పతంజలి, నవభారత్ తదితర కంపెనీలు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయడంతో పాటు బిందు సేద్యం పరికరాల ఏర్పాటుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం కూడా ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తూ పెద్ద ఎత్తున రాయితీలను ఇస్తోందన్నారు. ఇందుకు సంబంధించి ఆయిల్ ఫామ్ విత్తనాల నర్సరీలను కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆయిల్ ఫామ్ పంట కాపుకు వచ్చేంతవరకు అంతర్ పంటలు వేసుకునేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు బిందు సేద్యం పరికరాలను 90 శాతం రాయితీతో ప్రభుత్వం ఇస్తుందన్నారు. పండ్ల తోటల విస్తరణలో భాగంగా ఈ ఏడాది నిర్దేశించిన 752 హెక్టార్ల లక్ష్యానికి గాను 300 హెక్టార్లు మాత్రమే చేశారని మిగిలిన 452 హెక్టార్లలో లిల్లీ, జాజి, విరజాజి, కనకాంబరం, మల్లె తదితర పూల తోటలతోపాటు వాణిజ్య పంటల విస్తీర్ణాన్ని కూడా చేపట్టి లక్ష్యాన్ని మార్చి 15వ తేదీలోగా పూర్తి చేయాలని ఉద్యాన శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జాస్మిన్ ఆయిల్, రోజు వాటర్, అగర్ బత్తి, మిరప, పసుపు, పనస, మ్యాంగో చిల్లి, బనానా తదితర చిన్న చిన్న యూనిట్ల తయారీకి ఒక్కో ఉద్యాన అధికారి ఒక్కో అంశాన్ని ఎంపిక చేసుకొని వాల్యూ అడిషన్ జత చేసి ప్రాజెక్టు రూపకల్పనకు ఉత్సాహంతో పని చేయాలన్నారు.

లిజిల్లాలో 7 వేల హెక్టార్లలో డ్రిప్పు పరికరాల లక్ష్యానికి గాను 4వేల హెక్టార్లు రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకొన్నారని మిగిలిన 3 హెక్టార్ల లక్ష్యాన్ని మార్చి నెలాఖరులోగా సాధించాలని కలెక్టర్ ఏపీఎంఐపి పిడిని ఆదేశించారు. 400 హెక్టార్లలో 459 మంది రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారని సాగు రైతులందరికీ బిందు సేద్యం పరికరాలు ఖచ్చితంగా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం 2025 ఉద్యాన శాఖ డైరీని కలెక్టర్ ఆవిష్కరించారు.

# జనసేన పార్టీలో చేరిన రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు సుధా మోహన్ రెడ్డి



నంద్యాల నూనెపల్లె, ఫిబ్రవరి 13, (రిపబ్లిక్ న్యూస్): జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లాల కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు, నంద్యాల జనసేన పార్టీ సమన్వయకర్త పిడతల సుధాకర్ సమక్షంలో గురువారం రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు సుధా మోహన్ రెడ్డి కర్నూల్ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీలో చేరారు. చింత సురేష్ బాబు జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుధా మోహన్ రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సామాజిక సేవ ద్వారా మార్పులు తెస్తానని అన్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి రోటరీ క్లబ్ తో పాటు ఆరోగ్య , విద్యా, క్రీడ రంగాలలో హోదాల్లో పనిచేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రామ్ చరణ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు పబ్బతి రవి, నందిగాళ్ళ సందీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల మీట్ ను బహిష్కరించిన ఎంపిటిసిలు..

**వాయిదా పడ్డ సమావేశం. -ఈనెల 20 న మళ్లీ మండల సమావేశం.**



**వెలుగోడు ఫిబ్రవరి 13 రిపబ్లిక్ న్యూస్:** వెలుగోడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ను ఎంపీటీసీలు గురు వారము బహిష్కరించారు. కొన్ని నెలలుగా తమ గౌరవ వేతనము ప్రభుత్వము చెల్లించకపోవడం,సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యల కు పరిష్కారం లభించక ఎంపీటీసీలు సమావేశానికి గైర్ హాజరయ్యారు. ఎంపిటిసిలుగా చిన్నపాటి సమస్య పరిష్కారానికి మండల స్థాయి అధికారులకు దగ్గరికి వెళితే తమకు గుర్తింపు ఇవ్వడం లేదని ఆవేదన చెందుతున్నట్లు తెలిసింది.దీంతో కోరము లేనందువల్ల సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ లాలం రమేష్ తెలిపారు. ఈ సమావేశము మళ్లీ 20 తేది నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపీటీసీలు వస్తారనే ఉద్దేశంతో సమావేశాన్ని ప్రారంభించి, మూడు శాఖల అధికారులు మాట్లాడిన తర్వాత ఎంపీటీసీలు రారని నిర్ధారించుకొని వాయిదా వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి , డిప్యూటీ తాహసిల్దార్ చంద్రశేఖర్ , మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ROR యాక్ట్ ప్రకారం నోటీసు లు ఇవ్వకుండా మ్యుటేషన్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

**భూమిని చూసి విచారణ చేసిన తర్వాతే మ్యుటేషన్ చేయాలి**

**నిబంధనల ప్రకారం మ్యుటేషన్, సర్వే ప్రక్రియలు జరగాలి**

**ప్రతి మ్యుటేషన్ ఫైల్ ను కలెక్టరేట్ కు తెప్పించుకుని వెరిఫై చేయాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**





కర్నూలు, ప్రతినిధి ఫిబ్రవరి 13: (రిపబ్లిక్ న్యూస్) ROR యాక్ట్ ప్రకారం నోటీసు లు ఇవ్వకుండా మ్యుటేషన్ చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తహశీల్దార్లు ను హెచ్చరించారు..

కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సబ్ కలెక్టర్, ఆర్డీవో లు, తహశీల్దార్లు, సర్వేయర్లతో మ్యుటేషన్ లకు సంబంధించి నిర్వహించాల్సిన చర్యలు,పాస్ బుక్ ఇచ్చినపుడు వినియోగదారు రుసుము కాకుండా ఏదైనా అదనపు చార్జీలు చెల్లించారా, ఫీల్డ్ విజిట్ చేశారా, నోటీసులు ఇచ్చారా అనే అంశాలపై ప్రజల నుండి తీసుకున్న ఫీడ్ బ్యాక్ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం మ్యుటేషన్, సర్వే ప్రక్రియలు జరగాలన్నారు. ROR యాక్ట్ ప్రకారం మ్యుటేషన్ చేసేటపుడు సంబంధించిన సర్వే నెంబర్ లోని పట్టాదారులకు వ్యక్తిగతంగా నోటీసులు ఇవ్వడం తో పాటు, పబ్లిక్ నోటీసు కూడా ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు..నోటీస్ లు ఇచ్చిన తర్వాత పొసెషన్ లో ఉన్నారా, ప్రభుత్వ భూమా, పట్టా భూమా అనే వివరాలను వీఆర్వో ఫీల్డ్ ఎంక్వైరీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..వెబ్ ల్యాండ్ లో అన్ని రికార్డులను సరిచూసుకొని, సక్రమంగా ఉన్నాయని నిర్ధారించుకున్న తరువాత మాత్రమే మ్యుటేషన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలా చేయకపోతే తహసీల్దార్లే బాధ్యత వహించాలని కలెక్టర్ తెలిపారు. నెలకు వీఆర్వో కు రెండు లేదా మూడు దరఖాస్తులు మాత్రమే వస్తాయి, అవి కూడా ఫీల్డ్ ఎంక్వైరీ చేయలేరా అని కలెక్టర్ ప్రశ్నించారు..ఫీల్డ్ ఎంక్వైరీ చేయకపోతే చర్యలు తప్పవు అని కలెక్టర్ హెచ్చరించారు. ఆర్డీవోలు వారి స్థాయిలో చెక్ చేసిన తర్వాత, ప్రతి నెలా అన్ని మండలాల నుండి మ్యుటేషన్ ఫైల్స్ ను కలెక్టరేట్ కు తెప్పించుకుని వెరిఫై చేయాలని కలెక్టర్ డి ఆర్ వో ను ఆదేశించారు..పాస్ బుక్ ఇచ్చినపుడు వినియోగదారు రుసుము కాకుండా ఏదైనా అదనపు చార్జీలు చెల్లించారా, ఫీల్డ్ విజిట్ చేశారా, నోటీసులు ఇచ్చారా అనే అంశాలపై అన్ని మండలాలకు సంబంధించి కలెక్టరేట్ నుండి, ఆర్డీఓ నుండి ఫోన్ చేసి ప్రజలతో తీసుకున్న ఫీడ్ బ్యాక్ పై కలెక్టర్ మండల వారీగా తహశీల్దార్ లతో సమీక్షించారు..చాలా వరకు నోటీసులు ఇవ్వలేదని ఫీడ్ బ్యాక్ వచ్చిందని, కొన్ని చోట్ల భూమి చూడ లేదని, ఫీల్డ్ ఎంక్వైరీ చేయని వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆర్డీవో లను ఆదేశించారు..సర్వే కి సంబంధించి కూడా నోటీసులు జారీ చేయకుండా సర్వే చేస్తున్నట్లు ఫీడ్ బ్యాక్ వచ్చిందని, నోటీసులు జారీ చేయకుండా సర్వే ఎలా చేస్తారని కలెక్టర్ మండల సర్వేయర్ లను ప్రశ్నించారు...సర్వే చేసేటపుడు నోటీసులు ఇచ్చి, సర్వే ప్రారంభం లోనూ, సర్వే చేసినపుడు, ఎండింగ్ లో ఫోటోలు కచ్చితంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. మండల సర్వేయర్ లు అందరూ కచ్చితంగా అన్ని గ్రామాలు విజిట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్ట్ గా జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను సవాలుగా తీసుకుని నిబంధనల ప్రకారం పర్ఫెక్ట్ గా చేయాలని కలెక్టర్ ఆదేశించారు..నలుగురైదుగురు వీఆర్వో లు, విలేజ్ సర్వేయర్లు పాసు బుక్కులు ఇచ్చేటపుడు, సర్వే కి డబ్బు అడిగారని ఫీడ్ బ్యాక్ వచ్చిందని, వారి నుండి డబ్బు వెనక్కు ఇప్పించి, వారిపై డిస్సిప్లినరీ యాక్షన్ కు ఫైల్ రన్ చేయాలని కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్ డి ఓ లను ఆదేశించారు.పదిమందికి సహాయం చేయాలని, ప్రజలకు సేవ చేయాలని, ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితులు రాకూడదని కలెక్టర్ రెవెన్యూ అధికారులకు సూచించారు..సమావేశంలో జాయింట్ కలెక్టర్ బి.నవ్య , ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి , డిఆర్ఓ వెంకటనారాయణమ్మ,, కర్నూలు,పత్తికొండ ఆర్డీవోలు, తహసీల్దార్లు, సర్వే శాఖకు సంబంధించిన డిప్యూటీ ఇన్స్పెక్టర్లు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

# బర్డ్ ఫ్లూ వ్యాధిపై కలెక్టర్లతో సిఎస్ వీడియో సమావేశం.



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్):**రాష్ట్రంలో రెండు మూడు జిల్లాల్లో కోళ్ళకు వ్యాపించిన బర్డ్ ఫ్లూ వ్యాధిపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు.వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, చనిపోయిన కోళ్ళను సక్రమంగా పూడ్చిపెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు ఇచ్చారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com